

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 18 జూలై 2025

పేజీలు 12


# అంబులెన్స్ నిర్వహణ అస్తవ్యస్తం




## కనీస ప్రమాణాలు కరువు

నిబంధనలు గాలికి వదిలేసిన వైనం

పట్టించుకోని అధికార యంత్రాంగం

నకిలీ విలేఖరుల మాటున దందా

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రోగులు

02

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

నగరంలో నిర్వహిస్తున్న అంబులెన్స్ల వ్యవహారం అస్తవ్యస్తంగా మారింది. తమ ఇష్టానుసారంగా రేట్లను ఏర్పాటు చేసుకొని ప్రైవేటు దందాకు వారి అక్రమ ఆర్జనకు అంబులెన్స్లు ఆదాయ వనరుగా మారాయి. కనీస నిబంధనలను కూడా పాటించకుండా నగరంలో వందల సంఖ్యలో అంబులెన్స్ లు అనధికారికంగా కొనసాగుతున్నాయి. సాధారణంగా రోగులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించేందుకు అత్యంత భద్రతా ప్రమాణాలు, అత్యుత్తమమైన డ్రైవింగ్ పరిజ్ఞానం కలిగిన వారు వీటి నిర్వహణ బాధ్యతలను స్వీకరించాల్సి ఉంది. కానీ ఉన్నతాధికారులు పోలీసులు, ఆర్టీవో అధికారులు కళ్ళు మూసుకొని వ్యవహరిస్తున్న నేపథ్యంలో అంబులెన్స్ నిర్వహకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ప్రస్తుతం వారి తీరు ఆడింది ఆట పాడింది పాటగా మారింది. అడ్డు అదుపు లేకుండా తమ ఆదాయాన్ని పెంచుకునే దిశగా దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో ప్రస్తుతం నగరంలోఅంబులెన్స్ల వ్యవహారం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు.

## ఒకవైపు వరుస దొంగతనాలు..

మరోవైపు అసాంఘిక కార్యకలాపాలు..

పోలీస్ శాఖ పనితీరు - శాంతి భద్రతలపై ప్రజలలో ఆందోళన..

03

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

- వైద్యుల తీరుపై తీవ్ర ఆగ్రహం
- విధులకు డుమ్మా కొట్టిన సెక్యూరిటీ సిబ్బంది

08

# మురిపించి.. ముఖం చాటేసి..



ముందస్తు రుతు పవ నాల రాకతో సంబర పడిన రైతన్న లకు నిరాశే మిగిలింది. వర్షాకాలం సీజన్ ఆరంభమై దాదాపు నెలన్నర రోజులకు పై కావస్తున్న చినుకు జాడలేదు.

**మేఘాలు సరే!! చినుకు రాలలేదు**

- వర్షాలురాకపోవడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన
- నోరులేని పశువులకు గ్రాసము కరువాయె

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :**

ప్రతిరోజు ఆకాశంలో నల్లని మబ్బులు రావడం.. ఆపై ముఖం చాటే స్తోంది మేఘం.. మేఘమా ఒక్కసారైనా కరుణించవా.. వరుణ దేవుడా ఒక పదునైన వాన కురిపించవా.. అంటూ రైతన్నలు ఆకాశం వైపు దిగా లుగా చూస్తూ ఉండి పోవాల్సి వస్తుంది.

మిగతా 2లో










# సాగునీటి పథకాల గణన శిక్షణ ఇస్తున్న అధికారులు

## వ్యవసాయ అభ్యున్నతి కోసమే సాగునీటి పథకాల గణన

### తహసిల్దార్ బ్రహ్మయ్య



కనేకల్లు, మేజర్ న్యూస్ : రైతుల వ్యవసాయ అభ్యున్నతి కోసమే సాగు నీటి గణన చేపట్టినట్లు తహసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. తహశీల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల మేరకు 7వ చిన్న తరహా సాగునీటి పథకాల గణనకు సంబంధించి కనేకల్ మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులకు డివైఎస్ఓ, ఏఎస్ఓ క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ సాగునీటి పథకాల గణన చెరువులు కుంటలు అభివృద్ధి చేయడం కోసమే అన్నారు. రైతులకు వ్యవసాయ పరంగా అభ్యున్నతికి ఉపయోగపడతాయన్నారు. కావున రైతులందరూ ఏడవ చిన్న తరహా సాగునీటి పథకాల గణనకు సహకరించాలని తహసిల్దార్ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, డివైఎస్ఓ సాంబ శివుడు, ఏఎస్ఓ హేమావతి, వీఆర్వో పవన్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ కు ఘన సన్మానం



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల తహసిల్దార్ కార్యాలయం నందు పని చేసి బదిలీపై వెళ్లిన సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ ఎం కే సూర్యనారా యణ, నలుగురు గ్రామ రెవెన్యూ అధికారులు మరియు పన్నెండు మంది గ్రామ సర్వేయర్లకు గురువారం సన్మాన సభను నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో మీటింగ్ హాల్ నందు ముఖ్య అతిథిగా తహసిల్దార్ విచ్చేసి సన్మాన సభ యందు వీరితో ఉన్న అనుబంధాన్ని మరియు చేసిన సేవలను గుర్తుచేసుకొని ఘనంగా సన్మానించడం జరిగినది.

# అంబులెన్స్ నిర్వహణ అస్తవ్యస్తం

▸▸ మొదటి పేజీ తరువాయి

**పట్టించుకోని అధికార యంత్రాంగం :** అత్యుత్తమ ప్రమాణాలతో ప్రత్యేకమైన పరిజ్ఞానం కలిగిన డ్రైవర్లు, టెక్నీషియన్ల పర్యవేక్షణలో నగరం నుంచి మహా నగరాలకు తరలించేందుకు అవకాశం ఉన్న అంబులెన్స్ లు ఒక్కటంటే ఒక్కటి కూడా నగరంలో అందుబాటులో లేకపోవడం దౌర్భాగ్యమైన పరిస్థితి. వీటికి సంబంధించి ఎప్పటికప్పుడు పోలీసు ఉన్నతాధికారులు, ఆర్టీవో అధికారులు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాల్సి ఉండగా, అంబులెన్స్ నిర్వాహకులు అధికార ప్రజా ప్రతినిధుల అండదండలతో కనీస నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. వారిపై కనీస పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు.

### నకిలీ విలేఖరి హల్ చల్

నగరంలో నకిలీ విలేఖరిగా వ్యవహరిస్తున్న దౌర్భాగ్యుడు తన పిచ్చి కూతల రాతలతో ఏకంగా తాను నిర్వహిస్తున్న అంబులెన్స్ లకు తప్పనిసరిగా బాడుగలను అందించాలని బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో పనిచేస్తున్న వివిధ విభాగాలకు సంబంధించిన ఉద్యోగులను సైతం భయభ్రాంతులకు గురిచేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అతనికి పోలీసు యంత్రాంగం వత్తాసు పలుకుతూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాను వైనంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో అతను వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఎప్పటికప్పుడు కట్టడి చేయాల్సిన అధికారులు అతనిని కట్టడి చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో పరిస్థితి అత్యంత దౌర్భాగ్యంగా మారింది. సంబంధిత నకిలీ విలేఖరి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఉపాధిహామీ పనుల్లో అక్రమాలకు తావులేదు

## అవినీతికి పాల్పడినట్లు తెలిస్తే ఉపేక్షించబోము

### విలేకర్లతో డ్వామా పీడీ సలీమ్ భాష



రాయదుర్గం, మేజర్ న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు తావులేదని, ఎవరైనా అవినీతికి పాల్పడినట్లు తెలిస్తే ఉపేక్షించబోమని డ్వామా పీడీ సలీం భాష అన్నారు. రాయదుర్గం పర్యటనకు వచ్చిన ఆయన స్థానిక డ్వామా కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. కొలతలు తీసుకోవడంలోను, జాబ్ కార్డులు మంజూరు చేయడంలోను కొంతమంది డబ్బులు తీసుకుంటున్నారనే అంశం మా దృష్టికి వచ్చింది. వారిపై ప్రత్యేక నిఘా పెట్టాం. అలా జరిగినట్లు రుజువులు దొరికితే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా లో 2025-26 వార్షికానికి 90 లక్షల పనిదినాలు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 58 లక్షల పనిదినాలు అంటే 65 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు కారణంగా ఈ ఏడాది 4,500 ఎకరాల్లో పండ్లతోటల పెంపకం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే ఆవెన్యూ ప్లాంటేషన్ ద్వారా రోడ్డు కిరువైపులా మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం, బ్లాక్ ప్లాంటేషన్, పల్లెవనాల ద్వారా పచ్చదనం పెంపుకోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉపాధిహామీ ద్వారా డ్వామా కన్వర్జేషన్ లో నర్సరీల పెంపకం, ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ ద్వారా 20 చోట్ల నర్సరీలు ఏర్పాటు చేసి, మంచి మొక్కలు పెంచనున్నట్లు తెలిపారు. జిల్లాలో 9 వేల ఫారం ఫండ్స్ లక్ష్యం కాగా ఇప్పటికే 3,700 ఫారం పండ్స్ పూర్తి చేశామని, మిగిలినవి నవంబర్ లో ప్రారంభించడానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. హౌస్ హోల్డ్ కంపోస్ట్ ఫిట్స్, దొడ్లలోను, పశువుల పాకల్లోను, పొలాల్లోను బయోడిగ్రేడబుల్ వాటిని సేకరించి కంపోస్ట్ ఎరువుల తయారీ చేయించి, వాటి ద్వారా పంటలు పండించే విదంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మురుగు నీటిని బయటకు వదలడం ద్వారా దోమల వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడకుండా మురుగు నీటి ఫిట్స్, రూఫ్ వాటర్ ఫిట్స్ ఏర్పాటుపై కూడా ఉపాధిహామీ పథకం ద్వారా నిధులు కెటాయిస్తున్నట్లు తెలిపారు. పల్లెపుష్కరిణిలో బాగంగా జిల్లాలోని 31 మండలాల్లో 31 గ్రామాల్లోని చెరువులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కోనేర్లు కూడా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సాఫ్ట్వేర్ కనవర్ట్ ద్వారా మే 15 తరువాత బిల్లుల చెల్లింపులో జాప్యం జరిగిన మాట వాస్తవమే అన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో ఉపాధి శ్రామికులకు భీమా రక్షణ లోకి తీసుకురావడం కోసం రూ.50 వేల నుండి రూ. 2 లక్షలకు పెంచినట్లు తెలిపారు. పీఎం సురక్షణ భీమా యోజన ద్వారా మరో రూ.2 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ భీమా పథకంలోకి జిల్లాలో 4.70 లక్షల మందిని చేర్చినట్లు తెలిపారు. జిల్లాలో ఉపాధిహామీ ద్వారా 205 కి.మీ. సీసీ రోడ్లు, 11 కి.మీ. బీటీ రోడ్లు వేసినట్లు ఆయన తెలిపారు. ఇందు కోసం మొత్తం రూ.124 కోట్ల ప్రతిపాదన కాగా రూ.30 కోట్ల నిధులు చెల్లింపులు కాగా, మరో 37 కోట్ల నిధులు ప్రాసెస్ లో ఉన్నాయని, అవి త్వరలోనే ఆయా కాంట్రాక్టర్ల ఖాతాల్లోకి జమ అయ్యే అవకాశం ఉందన్నారు. మిగిలిన రూ.30 కోట్లు బకాయి ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో 1450 గోకులం షెడ్డుల నిర్మాణాల లక్ష్యం కాగా 1441 పూర్తి అయినట్లు తెలిపారు. ఇంకా 69 రూఫ్ లెవెల్ లో ఉన్నాయన్నారు. లక్ష్యానికి మించి మొత్తం 1510 గోకులం షెడ్ల నిర్మాణం జరిగిందన్నారు. ఇందులో పశువుల సంఖ్యను బట్టి, షెడ్ల నిర్మాణం విస్తీర్ణాన్ని బట్టి రూ.1.20 లక్షల నుండి రూ. 2.30 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో లబ్దిదారుడి వాటా 10 శాతం ఉంటుందని ఆయన వివరించారు.

# మురిపించి.. ముఖం చాటేసి..

▸▸ మొదటి పేజీ తరువాయి

వర్షం కోసం ప్రతిరోజు సాయంత్రం వేళ ఆకా శంలో నల్లగా కొమ్ము కున్న మేఘాలను చూసి అయ్యో ఈ రోజు వర్షం కురుస్తుం దని ఎంత ఆశతో ఎదురుచూస్తున్న రైతన్నకు ఉదయం అయ్యేసరికి ఆశలే మిగులుతున్నాయి. తప్ప భూమిపై ఒక చినుకైనా పడటం లేదు. ఒకవైపు రైత న్నలు భూమిని దుక్కి చేసుకొని పంట పెట్ట డం కోసం సిద్ధంగా ఉన్న మరోవైపు పశు వులకు కరువైంది. చిలమత్తూరు మండ లంలో దాదాపు అంద రూ వర్షాధార పంట పైనే ఆధారపడి జీవి స్తున్నారు. వ్యవ సాయంతో పాటు పశు పోషణ ముఖ్యంగా అంటూ జీవిస్తున్నారు. జూన్ నెల మొదటి వారంలో పడిన వర్షాలను చూసి రైతన్న ఎంతో ఆనందంతో మురిసిపోయాడు ఈసారి వర్షాలు సమృ ద్ధిగా పడుతున్నాయి.. భూమిని త్వరగా పంటల సాగు కోసం దుక్కులు చేసుకోవడం జరిగింది. పంటలు పెడదాం. దఫా పంటలు పండుతాయి అని ఎంతో ఆనం దంతో ఎదురు చూశారు. మొదటి దశలో సమృద్ధిగా కురిసిన వర్షాలు ఇప్పటికే దాదాపు వర్షం పడే నెల అవు తున్న భూమి మీద ఎక్కడైనా చినుకు జాడే లేదు. చివరకు పశువులకు గ్రాసం కూడా దొరకడం లేదు. ప్రభుత్వం సబ్సిడీ ధర తో అందజేసిన వేరుశ నగను కొనుగోలు చేసి పంట సాగు సర్వం సిద్ధం చేసుకున్నారు. వర్షం కురవడం ఆల స్యం భూమిలోకి విత్తనాలు వేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు. వర్షం కురువకపోవడంతో వరుణ దేవుడా ఈసారి కూడా కరు వేనా.. ఈ సమ యానికి చాలామంది రైతులు పంటలు సాగు చేయడం జరిగింది. ఇప్పటి వరకు ఒక హెక్టర్ కూడా పంట సాగు చేయని వైనం. మరో వారం రోజులు వర్షం కురువకపోతే వేరుశ నగ పంట సాగు చేసి నా కూడా ప్రయోజనం లేదు ఆలస్యమైతే ప్రత్యామ్నాయ పంట లే సాగు మన వారం రోజుల్లో వర్షం కురువ కపోతే రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయ పంటలైన కంది, అలసంద, ఉలువలు పంటవైపు రైతులు చూసే అవకాశం ఉంది పంట పెట్టి నష్టపో వడం కంటే ప్రత్యా మ్నాయ పంటలు సాగు మేన ఆలోచ నకు రైతులు వచ్చా రు. ప్రతిసారి వర్షం మొదట్లో రైతులుకు ఆశ చూపించి చివరకు నిరాశే మిగులుతుంది ఏదో అరొకరో పంటలు సాగు చేసుకుంటే పండించిన పంటను అమ్ముదామంటే పంట లేనప్పుడు మార్కెట్లో అధికంగా ఉన్న ధరలు రైతు పంట పండిం చేటప్పటికీ మార్కెట్లో ధరలు తగ్గుతాయి, చివరకు రైతుకు పెట్టుబడి కూడా రావడం చాలా కష్టంగా ఉంది రైతు భూమి దుక్కినప్పటి నుంచి విత్తన భూమిలో వేసి పంట చేతికి వచ్చే వరకు కూలీల ధరలు అధికమవడంతో పండిన పంట మార్కె ట్లో అమ్మబడితే వచ్చిన డబ్బు కూలీలకే సరిపోతుందే తప్ప రైతులకు ఏమా త్రం మిగలడం లేదు. అయినా రైతు మాత్రం భూమిని దున్నడం పంటను పెట్టడం వదలడం లేదు పోయినసారి కాకపోతే ఈసారైనా పంట పండి లాభాలు వస్తాయేమో అని అప్పులు చేసి మరి భూములు దున్ని పంట పెడుతున్నారు. ఆయన రైతుకేమో ఏ సారి కూడా పెట్టిన పంట చేతికి అందడం లేదు వర్షాలు మొదట్లో ఏమో రైతు కన్నుల్లో ఆనందాన్ని కలిగిస్తా యి. చివరికి ఏమో రైతులకు దుఃఖాన్ని ఇస్తాయి చివరకు పశువులకు పశుగ్రాసం కూడా దొరకడం లేదు చాలామంది రైతులు పశుపోషణపై ఆధారపడి జీవిస్తు న్నారు. ఈసారి పశువులకు కూడా మేత దొరకడం చాలా కష్టతరంగా ఉంది. వరుణ దేవా కరుణించి.. దాని కురిపించవయ్యా అంటూ రైతన్నలు దిగాలుగా మేలు కోవడం జరుగుతోంది. మండలంలో చినుకు ఎప్పుడు రాలుతుం దా .. అని రైతన్నలు ఆశగా ఎదురుచూ స్తున్నారు. వర్షం కురవడమే ఆలస్యం పంటల సాగుకు సర్వం సిద్ధం అన్న రైతులు రైతాంగం ఉంది.

# ముస్లిం మైనార్టీకులకు సబ్సిడీ లోన్‌కు దరఖాస్తు చేసుకోండి

### కూడేరు ఎంపీడీవో కుళ్లాయి స్వామి



కూడేరు మేజర్ న్యూస్ : ముస్లిం మైనార్టీ లకు సబ్సిడీతో కూడిన లోన్ కు దరఖాస్తు చేసుకోవాలని గురువారం కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూడేరు మండలంలో ఉన్న ముస్లిం మైనార్టీ, దూదేకుల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండలానికి మొత్తము ఆరు యూనిట్ల మంజూరైనట్లు తెలిపారు. లక్ష రూపాయలకు 4 యూనిట్లు సంఖ్య. 2.50.000 లకు 1 యూనిట్. 4.00.000 లకు 1 యూనిట్. మంజూరు అయినట్లు అర్హులైన వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్,పాస్ ఫోటో, బ్యాంక్ అకౌంట్ పుస్తకము. ఆదాయ ధ్రువీకరణ పత్రము తీసుకొని మీసేవ కేంద్రంలో ఓబీ యం యం ఎస్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తీసుకున్న లోన్ కు 50% సబ్సిడీ రాయితీ ఉంటుందని తెలిపారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలి : తహశీల్దార్ రమాదేవి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల తహశీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో తహశీల్దార్ రమాదేవి సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్ని సకాలంలో ప్రజలకు అందేలాగా చర్యలు తీసుకోవాలని ప్రజలతో మమేకమై వారి యొక్క సమస్యలు పరిష్కరించడంలో కృషి చేయాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అర్ఐ హరిప్రసాద్ మండల సర్వేయర్, వీఆర్వోలు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకవైపు వరుస దొంగతనాలు..

### మరోవైపు అసాంఘిక కార్యకలాపాలు..

**పోలీస్ శాఖ పనితీరు - శాంతి భద్రతలపై ప్రజలలో ఆందోళన..**

**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణంతో పాటు సమీప ప్రాంతాలు, జిల్లాలోని కదిరి, హిందూపురం లాంటి పట్టణాల్లో వరుస దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలలో తీవ్ర ఆందోళన నెలకొంది. జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని శ్రీ సత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో కల సిబ్బంది క్వార్టర్స్ నందు మంగళవారం రాత్రి దొంగల ముఠా హల్చల్ సృష్టించింది. జిల్లా కలెక్టర్ బంగ్లాకు అతి సమీపంలో దుండగులు గంటలపాటు కలయ తిరిగి దోపిడీలకు పాల్పడ్డారు. రాష్ట్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు చికిత్సల నిమిత్తం ఆసుపత్రి లోపలికి రావడానికి ఇబ్బందులు పడే పరిస్థితి ఉండగా, నలుగురు వ్యక్తులు ఏకకాలంలో చోరీలకు పాల్పడడం, వారు ఆసుపత్రి ప్రాంగణంలోకి ఎలా వచ్చారు అన్న విషయంపై ఆసుపత్రి వర్గాలలో ఆందోళన నెలకొంది. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అనుమతి లేకుండా ఆసుపత్రి ప్రాంగణంలోకి రావడానికి ఎవరిని సిబ్బంది అనుమతించరు. అలాంటిది దుండగులు ఆసుపత్రి ప్రాంగణంలోకి యథేచ్ఛగా వచ్చి పెద్ద ఎత్తున దోపిడీలకు పాల్పడడంతో ఆసుపత్రి ప్రాంగణంలో నివసిస్తున్న సిబ్బందిలో భయాందోళనలు నెలకొన్నాయి. జిల్లా ఎస్పీ కార్యాలయానికి అతి సమీపంలో కల ఆసుపత్రి ప్రాంగణంలో ఏకకాలంలో దోపిడీలు జరగడం, అదే సందర్భంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా కల ప్రాంతంలో నివసిస్తున్న ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్స్ యొక్క ద్విచక్ర వాహనాలు చోరీకి గురికావడం సంచలనంగా మారింది. ఇతర ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలకు చెందిన కొత్త వ్యక్తుల సంచారం పసిగట్టి ఎప్పటికప్పుడు ప్రజలకు శాంతిభద్రతల అంశంలో భరోసా కల్పించాల్సిన పోలీసులు వరుస చోరీలు జరుగుతున్నా ఎందుకు మౌనంగా ఉన్నారు అంటూ జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని హిందూపురం, కదిరి ప్రాంతాలతో పాటు జిల్లా కేంద్రంలో వరుస చోరీలు ఒకవైపు జరుగుతుండగా మరోవైపు అసాంఘిక కార్యకలాపాలు అధికం అయినట్లు ప్రచారం సాగుతోంది. జిల్లా కేంద్రంతో పాటు సమీప ప్రాంతాలలో పేకాట జూద కేంద్రాలు అధికం కావడం, జూద కేంద్రాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు సమీప జిల్లాల వారు పెద్ద సంఖ్యలో వస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీ సత్యసాయి జిల్లాలోని అనేక ప్రాంతాలలో జూదం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నప్పటికీ వాటి నివారణలో పోలీసులు విఫలమయ్యారంటూ ప్రతిపక్ష పార్టీలతో పాటు ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. పేకాట జూదాలలో డబ్బులు పోగొట్టుకున్న వారు తిరిగి ఆ డబ్బులు అక్రమ మార్గంలో సంపాదించడానికి చోరీలకు పాల్పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. జిల్లా కేంద్రంతో పాటు సమీప ప్రాంతాలలో జూద కేంద్రాలను నిర్మూలించడంలో పోలీసులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణ పరిసర ప్రాంతాలలో ఆన్లైన్ మట్కా, గుట్కా, గంజాయి వ్యాపారాలు విస్తృతంగా సాగుతుండగా, వాటిపై పోలీసు అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదన్న ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు తదితర వాటిపట్ల ప్రజలలో తీవ్ర ఆందోళన నెలకొంది.



## ముగిసిన ప్రధానోపాధ్యాయుల నాయకత్వ శిక్షణ కార్యక్రమం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఈ నెల 14 తేదీ నుంచీ బుక్కరాయ సము ద్రం లోని విజయభారతి కాలేజ్‌లో జరిగిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం గురువారం ముగిసింది. ఈశిక్షణలో భాగంగా ప్రధానోపా ధ్యాయులు స్వీయ అవగాహన, సహకారం, వనరుల అత్యుత్తమ వినియోగం టీచ్‌టూల్‌పై అవగాహన తమ పాఠశాలలో అనుసరించాల్సిన విధి విధానాలు, సంస్థలను నడిపేందుకు నాయకత్వ లక్షణాలు విద్యార్థుల నాణ్యమైన విద్య ను అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర విషయాల పై శిక్షణ తీసుకున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే 235 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు కోర్సు డైరెక్టర్లుగా ఎంఈఓ2 లు గురుప్రసాద్, లింగా నాయక్, ఇంచార్జి ఏఎంఓ వేణు గోపాల్ పర్యవేక్షించారు. ఎటువంటి లోటు పాట్లు లేకుండా శిక్షణ ముగిసిందని పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నిబంధనలు పాటించక పోతే అనుమతులు రద్దు చేస్తామని రాష్ట్ర విజిలెన్స్ వ్యవసాయ శాఖ ఏడిఏ సాలు రెడ్డి, విజిలెన్స్ ఎస్సై నరేంద్ర భూపతి ఎరువుల దుకాణాల యజమానులను హెచ్చరించారు. గురువారం పట్టణములోని ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంకల్ప, హను మాన్ ఎరువుల దుకాణాల్లో పలు రికార్డులను పరిశీలించారు. రికార్డులు, దుకాణాల్లో తేడా ఉన్న రూ.77,500లు విలువ చేసే 28 28 0 ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి మాట్లాడుతూ అనుమతులు లేని, నకిలీ ఎరువు లు, విత్తనాలను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఆఫీస్ టెక్నికల్ ఏవో రాకేష్ నాయక్, ఉరవకొండ ఏడిఏ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు, టెక్నికల్ ఏఈఓ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపల్లిలో ఘనంగా మొహరం వేడుకలు...

### బందోబస్తు ఏర్పాటు చేసిన సిఐ రాజు...

**కూడేరు మేజర్ న్యూస్:** ఉరవకొండ నియోజకవర్గం కోడేరు మండలం ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామం యందు మొహరం వేడుకలు గ్రామ పెద్దలు, యువకులు ఘనంగా నిర్వహించారు. మొహరం వేడుక సందర్భంగా నాగిరెడ్డిపల్లి గ్రామం యందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కూడేరు పోలీసులు సిఐ రాజు పర్యవేక్షణలో వారి సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం పెద్దసరికత్తి, పానకాలతో భక్తులు మురుకులు తీర్చుకునే తర్వాత అగ్నిగుండమును ముల్లా సాబ్ వన్నూరు వలి, ముస్కీం, అగ్నిగుండం ఉండమును వెలిగించారు, పీర్ల దేవుళ్ళు ముఖ్యమైన వారు వన్నూరు స్వామి,



లాల్ స్వామి, కుల్లాయి స్వామి,. పీర్ల దేవుళ్లకు మొక్కులు చెల్లించి, పీర్ల స్వాములకు సమర్పించారు,. గురువారం పీర్ల దేవుళ్ళు జలధికి గ్రామ పురవీధుల గుండా తప్పట్లు, నేల తాళాలతో ఊరేగింపు చేపట్టారు, మొహరం పండుగ కార్యనిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, పోలీసులకు ఇచ్చిన హామీ ప్రకారంగా ప్రశాంతముగా మొహరం వేడుకలు నాగిరెడ్డిపల్లి గ్రామం యందు ప్రశాంతంగా జరిగాయి.

## జిల్లా స్థాయి యోగాసన పోటీలకు... సిద్ధమవుతున్న బాలికలు

### యోగా గురువు నాగమల్లి ఓబులేష్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ( సెంట్రల్ ) ఉన్నత పాఠశాల వేదికగా అసోసియేట్ ఆఫ్ యోగా ఇన్ ఉరవకొండ ( ఆయర్ ) సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 3వ తేదీన జిల్లాస్థాయి యోగాసన పోటీలు నిర్వహిస్తున్నట్లు యోగా గురువు నాగమల్లి ఓబులేష్ తెలిపారు. బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె. పాషావలి ప్రత్యేక చొరవతో యోగా గురువు నాగమల్లి ఓబులేష్ ఆధ్వర్యంలో గురువారం బాలికలకు యోగాసనాలపై ప్రత్యేక తర్ఫీదు ప్రారంభించారు. జూనియర్ బాలికల కళాశాలలో జూలై 17వ తేదీ నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు 15 రోజులు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 4గంటల నుంచి 5 వరకు జిల్లాస్థాయి యోగాసనా పోటీలలో నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం 12అంశాలకు సంబంధించి యోగాసనాల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సాధన చేయిస్తూ జిల్లా స్థాయి పోటీలకు సంసిద్ధం చేస్తున్నామని యోగా గురువు నాగమల్లి ఓబులేష్ తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో అధ్యాపకురాలు పద్మజ, అధ్యాపకులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

## ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య




**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం సిరిగేదొడ్డి గ్రామంలో గురువారం విషాదం నెలకొం ది. గ్రామానికి చెందిన పార్వతి (30) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవరూలేని సమయ ంలో ఆమె ఈ ఘాతుకానికి పాల్పడింది. పోస్టుమా ర్టం నిమిత్తం మృతదేహాన్ని రాయదుర్గం ప్రభుత్వాసు పత్రికితరలించారు. ఆత్మహత్యకు గలకారణాలు పోలీసులుదర్యాప్తు చేపట్టారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అమరాపురం చెరువు నీటి కుంటలో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నాలుగు ఐదు రోజులు కావడంతో శవం ఉబ్బి గుర్తుపెట్టని విధంగా మారింది. అమరాపురం పోలీస్ స్టేషన్ వెనుక వైపున ఉన్న కాలనీ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అమరాపురం ఎస్ఐ ఇషాక్ బాషా వారి సిబ్బంది వెళ్లి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడు అమరాపురం కి చెందిన మాజీ పాత్రికేయుడు హుస్సేన్ భాష సోదరుడు టైలర్ షుక్లెన్ భాష గా గుర్తించారు. మృతుడు కొన్నేళ్లుగా మూర్చ వ్యాధితో బాధపడే వాడని స్నానానికి చెరువు దగ్గరికి వెళ్లడంతో అదే సమయంలో మూర్చ వచ్చి నీటిలో పడి మృతి చెంది ఉండవచ్చునని అనుమానించారు. మృతుని చెల్లెలు జహీరా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఇషాక్ బాషా తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

### ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కె అష్రాఫ్ అలీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న ముష్టూరు వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కె. అష్రాఫ్ అలీ తెలిపారు. గురువారం ప్రిన్సిపల్ ఉచిత శిక్షణకు సంబంధించి వివరాలను వెల్లడించారు. పది, ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన లేదా మధ్యలో ఆపివేసిన నిరుద్యోగ యువతీ యువకులకు వారి నైపుణ్యత కు తగిన విధంగా కావలసిన అంశాలపై ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తామన్నారు. ఇందులో భాగంగా అసిస్టెంట్ సర్వేయర్ కోర్స్ నందు 3నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ తో పాటు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ఈ కోర్స్ కొరకు పదో తరగతి పాస్ లేదా ఫెయిల్ అయినవారు, లేదా ఆపై చదివిన నిరుద్యోగులు అర్హులని సూచించారు. ఆశక్తి కలిగిన వారు జూలై 25వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మిగతా వివరాలకు 7013800115 నెంబర్ కు సంప్రదించాలని ప్రిన్సిపల్ అష్రాఫ్ అలీ తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు సమన్యాయం

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని మండల తెదేపా నాయకులు అన్నారు. గురువారం హీరేహాళ్ మండలంలోని సిద్దాపురం గ్రామం లో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నాయకులు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పత్రాలను లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి,



పార్టీ మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి సంక్షేమ పథకాలపై వివరించారు. తెదేపా నాయకులు దొడగట్ట రామాంజనేయులు, అంగడి రాజశేఖర్, బోయ రాజశేఖర్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా పోలీస్ అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశం



**ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ.పి.జగదీష్.**













**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులతో బుధవారం అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.. జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు మరియు ఇతర కేసుల నమోదు, చేధనల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, సి.డి ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలి. ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుంది.

సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి, ప్రజాజీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడం పోలీసుల భాధ్యత రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలి. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి. రోడ్డు భద్రతా నియమాలఫై ప్రజలకు అవగాహన కల్పించండి. రాంగ్ రూట్ లో వచ్చు వాహనాలపై, ఓవర్లోడ్, ట్రిపుల్ రైడ్, హెల్మెట్ లేకుండా మరియు రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై ఈ చలాన ద్వారా ఫైన్లు విధించాలని ఆదేశాలు ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని సూచనలు కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. గంజాయి, మట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని...

ఫ్యాక్షన్ ప్రభావిత/సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేసిన ఎస్పీ, విజిబుల్ పోలీసింగ్ పెంచాలని...తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని సూచనలు సైబర్ నేరాలు మరియు మాదక ద్రవ్యాల అనర్ధాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, బాల్య వివాహాలు, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, తదితర అంశాలపై అవగాహ కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చైతన్యం తేవాలి. జిల్లా ఎస్పీ గారు సమీక్ష చేసిన అంశాలు జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పి.ఓ.సి.ఎస్.ఓ., రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి.ఆర్.పి.సి కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్.బి.డబ్ల్యూలు, ఎన్.డి.పి.ఎస్. కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎస్పీ...

**ప్రతిభకు ప్రోత్సాహం :** కీలక కేసులు త్వరితగతిన ఛేదించడం, నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తి చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ.. ఈ సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవిబాబు, ఏ.శ్రీనివాస్, మహబూబ్ బాషా, నీలకంఠేశ్వర్ రెడ్డి మరియు జిల్లాలోని సి.ఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగమా నీవెక్కడ?

### శింగనమలలో రెడ్ బుక్ రాజ్యాంగం

### ఉద్యోగుల పట్ల ఎమ్మెల్యే వైఖరి మార్చుకోవాలంటున్న వైసీపీ శ్రేణులు

**సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో దళిత నియోజకవర్గం గా పేరు గాంచిన సింగనమల నియోజకవర్గం లో రాజ్యాంగానికి నిలువునా తూట్లు పె డుతున్నారని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ మండల కన్వీనర్లు ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ సింగనమల నియోజకవర్గం లో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని, ఉద్యోగులకు భద్రత కరువైందని ఆవేదన చెందారు. పలు మండలాల్లోని సచివాలయ ఉద్యోగులు విధుల్లోకి రాకముందే ఎమ్మెల్యేను వెళ్లి కలవండి అని చెప్పడంలో తమకు ఆంతర్యం అవగతం కావడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి కలవడం ఏంటని, అలాంటి ఆదేశాలు ఇచ్చిన ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ఎమ్మెల్యే ఇంటి వద్ద



సచివాలయ ఉద్యోగులు పడిగాపులు కాయడం తమను కలిసి వేసింది అన్నారు. ఇప్పటికైనా అధికార ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో బాధ్యతగా వ్యవహరించి వారికి ప్రజలను చేరువ చేసేలా పాటుపడాలని లేనిపక్షంలో వైసీపీ పార్టీ తరపున తాము ఉద్యోగుల పక్షాన దశలవారీగా ఆందోళనకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయ సముద్రం వైసిపి మండలాధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్ రెడ్డి, సింగనమల మండలాధ్యక్షుడు పూల ప్రసాద్, పుట్లూరు వైసిపి మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, గార్లదిన్నె వైసిపి మండలాధ్యక్షుడు ఎల్లారెడ్డి, నార్పల మండలం వైసిపి మండలాధ్యక్షుడు ఖాదర్ వలీ ఖాన్, బుక్కరాయసముద్రం మండలం జడ్పిటిసి నీలం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థిని హర్షితను అభినందించిన ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:**

జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలు లో నిర్వహించిన సమావేశంలో జేఎన్టీయూ అనంతపురము ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్సు – ఇంజినీరింగ్ 2025 సంవత్సరం లో పాసైన విద్యార్థిని ఎస్. హర్షిత 21 లక్షల అత్యధిక వార్షిక వేతనంతో ప్రముఖ ఈ–కామర్స్ సంస్థ అమెజాన్ లో ఉద్యోగం సాధించిన సందర్భంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఉపకులపతి ఓఎస్డి ఆచార్య ఎన్.దేవన్న అబినంధించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ మన జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని ఈ ఘనత సాధించడం చాలా ఆనందించ దగ్గ విషయమని తెలిపారు. కష్ట పడి చదివితే ఏదైనా సాధించడం సులభతరమని ఈ విద్యార్థిని ద్వారా నిరూపితమైనదని తెలిపారు. ప్రతి విద్యార్థికి ప్రేరణ, తోడ్పాటును అందిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. ప్రతి కళాశాలల్లోని విద్యార్థులు ఉద్యోగం సంపాదించేలా తీర్చిదిద్దాలని, ప్రతి విద్యార్థికి మంచి ఉద్యోగం పొందేలా తర్ఫీదును ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు అందరు ప్లేస్ మెంట్స్ పొందేలా అధ్యాపకులు కృషి చేయాలనీ తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ప్లేస్ మెంట్ డైరెక్టర్ ఆచార్యఆర్. కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ జే. శ్రీనివాసులు విద్యార్థిని ఎస్. హర్షిత పాల్గొన్నారు.



## సచివాలయ సెక్రటరీలకు బూత్ లెవెల్ శిక్షణ

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని శ్రీ శంకర నందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో గురువారం సచివాలయ సెక్రటరీలకు బూత్ లెవెల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. సెక్రటరీల విధులపై సమగ్ర అవగాహన కల్పించామని అధికారులు తెలిపారు. 6రోజుల శిక్షణా పరీక్ష పూర్తి అయిన అనంతరం ధృవీకరణ పత్రాలను బి.యల్.ఓ.లకు జారీచేయడంతో ఈ ఎన్నికల శిక్షణా తరగతులు పూర్తి అయిందని తెలిపారు.

## ప్రభుత్వ ఖాజీ నియామకం

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలానికి ముస్లిం మతానికి సంబంధించిన గవర్నమెంట్ ఖాజీని ప్రభుత్వం నియమించింది. ఇందుకుగాను కనేకల్ పట్టణానికి చెందిన సయ్యద్ అబ్దుల్ వహాబ్ కాద్రి కుమారుడైన ఈసయ్యద్ ఖాజీం బాషా ఖద్రినీ ప్రభుత్వము నియమించింది. ఈ సందర్భంగా నూతనంగా నియమించిన సయ్యద్ ఖాజీమ్ భాషా ఖాద్రీ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు కి మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ షేక్ ఫక్రుద్దీన్ సబ్, ఫాతిమా బీ, మాజీ ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు. నా మీద ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు ముస్లిం మతానికి అనుగుణంగా నడుచుకుంటూ నాకు ఇచ్చిన పరిధిలోనే సేవ చేస్తానని అన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబుకి రాయలసీమ ప్రజల తరపున కృతజ్ఞతలు

**– బీజేపీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్, స్టేట్ కన్వీనర్ చింతా శరత్‌కుమార్ రెడ్డి**



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు హంద్రీ నీవా ప్రధాన కాలువ విస్తరణ పనుల మొద టి దశను విజయ వంతంగా పూర్తి చేసి, జలహారతి ఇచ్చి నీటిని విడుదల చేయడం హర్షణీ యమని, రాయల సీమ రైతన్నల జీవితా ల్లో కొత్త వెలుగు నింపే చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని బీజేపీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్, స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి అన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 2200 క్యూసెక్కుల నుండి 3850 క్యూ సెక్కులకు పెంచడం ద్వారా నాలుగు ఉమ్మ డి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు,33 లక్షల మందికి తాగునీరు అందించే దిశగా గుణాత్మకమైన మార్పు తీసుకొస్తుం ది. రైతన్నల కష్టాలు తీరే రోజు దగ్గరపడిం దన్న ఆశావాదం ప్రజ ల్లో నెలకొందన్నారు. ఈ రికా ర్డు స్థాయిలో పనులు పూర్తవడంలో తమ దైన పాత్ర పోషిం చిన ప్రతి ఒక్కరికీ అభినందనలు, ధన్య వాదాలు తెలియజే స్తున్నానన్నారు.ఇదే స్ఫూర్తితో రెండవ దశ పనులను త్వరితగ తిన పూర్తి చేయాలనే సంకల్పంతో ముం దుకు సాగుతు న్నాం."నీళ్లిస్తే రైతు బంగారం పండిస్తా డు"అనే సూత్రంతో సాగునీటిని ప్రతి ఎకరాకు అందించా లన్న సంకల్పాన్ని నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నడు స్తోంది తెలిపారు. రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం,రాయలసీమ అభివృద్ధిని పట్టాలెక్కించడం అనేది ఎన్డీయే ప్రభుత్వం కట్టుబా టుగా తీసుకున్న లక్ష్యం.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాయలసీమ ప్రజల తరపున నా హృద యపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు.

## అగళిలో పోలీసుల కార్డెన్ సెర్చ్ ఆపరేషన్



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని నరసాంబూధి గ్రామంలో పోలీసు ఉన్నతాధికా రుల ఉత్తర్వుల మేరకు పెనుగొండ డి.ఎస్.పి నరసింగప్ప,మడకశిర సీఐ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున నేర నియంత్రణ కు పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో అనుమానిత వ్యక్తులు నేరస్తుల ఇళ్లను అగళి ఎస్సై వీరేష్, రొళ్ల ఎస్సై వీరాంజనేయులు వారి సిబ్బందితో కాలనీలో కలియ తిరుగుతూ ఇళ్ల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో ఎలాంటి కర్ణాటక మద్యం అమ్మకూడదని, రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి, ఎలాంటి రికార్డులు లేని మోటారు సైకిళ్ల వాహనాలను తనిఖీ చేసి వాహన చోదకులకు తమ వాహనానికి సంబంధించిన రికార్డులను తమ వద్ద పెట్టుకోవాలని గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుపకూడదని, ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానితులు తచ్చాడుతూ కనిపిస్తే, అదేవిధంగా అక్రమాల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు ఎస్ఐ వీరేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అగళి ఎస్సై వీరేష్, రోళ్ళ ఎస్సై వీరాంజనేయులు, ఏఎస్ఐ శ్రీరాములు బషీర్ జమేదార్ సూర్య ప్రకాష్,చంద్రమోహన్ నాయక్, కానిస్టేబుల్ శివకుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు చేయుటకు దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీవో

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణ సమీపంలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామ పంచాయతీ ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ నందు, గ్రామ పంచా యతీ లో పారిశుద్ధ్య పనులు నిమిత్తం ఆసక్తి కలిగిన నలుగురు పురుషులు ఈనెల 31వ తేదీ లోపు గ్రామ పంచా యతీ కార్యాలయం లో సంప్రదించాలని ఎంపీడీవో పోలప్ప తెలిపారు. నెలకు 6,000 చొప్పున వేతనంతో పాటు ప్రత్యేక అలవెన్స్ కింద మరో వెయ్యి రూపా యలు కలిపి 7,000 వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు పంచాయతీ కార్యాలయం లేదా పంచాయతీ కార్యదర్శి సెల్ నెంబర్ 944 100 0466 కు సంప్రదిం చాలని తెలిపారు.

## ఎమ్మెల్యే చొరవతో స్మశాన వాటిక సమస్య పరిష్కారం

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కటారు పల్లి క్రాస్ వద్ద స్మశాన వాటిక స్థలంలో కస్తూరిబా గాంధీ విద్యాలయం అదనపు తరగతి గదుల నిర్మా ణం కొరకు స్థలం చదు ను చేయగా, గ్రామ స్తులు మండల కేంద్రం లోని స్థానిక తహ శీల్దార్ బి.బాబురావు కు స్మశానవాటిక అన్యాక్రాంతం కాకుం డా కాపాడాలని గ్రామ స్తులు వినతిపత్రం అందించారు.అనంతరం గ్రామస్తులు కదిరి నియోజకవర్గ శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ను కలిసి స్మశానవాటిక లోని సమాధుల వద్ద భవన నిర్మాణం కొరకు చదును చేసినట్లు ఆయనకు తెలుపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తహశీల్దార్ బాబురావుకు స్మశాన వాటిక అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రత్యేక చొరవ చూపి స్మశాన వాటిక అన్యాక్రాంతం కాకుం డా తక్షణం స్పందించి నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో పెరిగిన ప్రవేశాలు

**– పాఠశాల, కళాశాల సమీపంలో ఉన్న వసతి గృహాల్లో చేరేందుకు విద్యార్థుల మొగ్గు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఎస్సీ,బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల ప్రవేశాలు ఏడాదికి... ఏడాదికి పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఎక్కువ వ్యవసాయ పనులు, ఇతర ప్రాంతాల్లో కూలీలుగా పనులకు వెళ్లిపోతే..తమ పిల్లల చదవులు, ఆలన పాలనను దగ్గర ఉండి చూసులేకపోవడం, ఆర్థిక స్థోమత కారణాలతో తమ పిల్లలను ఎక్కువగా నియోజకవర్గ కేంద్రాలు, జిల్లా కేంద్రంలోని వసతి గృహాల్లో ఉంచి సమీప పాఠశాల్లో చదివించడానికి ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. దీంతో ఎస్సీ,బీసీ సంక్షేమ వసతి గృహాల్లో ప్రవేశాలు ప్రతి ఏడాది పెరుగుతూనే ఉన్నాయి. మరో వైపు సంక్షేమ వసతి గృహాల్లో ప్రభుత్వం మౌళిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం నిధులు వెచ్చించి పనులు చేపట్టడంతో వసతి గృహాలు రూపు రేఖలు మారడంతో విద్యార్థుల తల్లితండ్రులు కూడా తమ పిల్లలను ఇక్కడ చేర్పించడానికి ముందుకు వస్తున్నారు. గురుకుల పాఠశాలల్లో సీట్లు దక్కని విద్యార్థులు కూడా ప్రస్తుతం సంక్షేమ వసతి గృహాల్లో చేరడానికి ముందుకు వస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలకు సమీపంలో ఉన్న వసతి గృహాల్లో జూన్ నెలఖరులోపే ప్రవేశ సీట్లు ఖాళీలు లేకపోవడంతో వార్డెన్లు అప్పటికే నో వ్యేకెన్సీలు బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. అయినప్పటికి విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల కోసం సీటు కోసం కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, రాజకీయ సిఫార్సులతో మాకు ఎలాగైనా సీట్లు ఇవ్వాలని వార్డెన్లు, డివిజనల్ అధికారులపై ఒత్తిళ్లు తెస్తున్నారు.

జిల్లాలోని 51 ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో 2024-25 విద్యా సంవత్సరంలో 4,792 విద్యార్థుల ప్రవేశం పొందారు. ప్రస్తుతం 2025-26 విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు 5,347 మంది ఎస్సీ వసతి గృహాల్లో చేరారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాలలకు అడ్మిషన్లు జరుగుతుండటంతో కళాశాల వసతి గృహాల్లో ప్రవేశాలు మరింత పెరిగే అవకాశం ఉంది. జిల్లాలోని 56 బీసీ సంక్షేమ వసతి గృహాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 7,230 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు 7,499 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. ఈ ప్రవేశాల సంఖ్య ఈనెలఖరులోపు మరింత పెరిగే అవకాశం ఉంది.

### మేము మంచిని విత్తుతున్నాం..

# అభివృద్ధి.. సంక్షేమమే మాకు శ్రీరామరక్ష

**– రాష్ట్రానికి మంచి జరగాలన్న ఆలోచన జగన్‌కు ఇష్టం లేదు – ఎమ్మెల్యే కందికుంట**



కదిరి, మేజర్ న్యూస్ : జగన్మోహన్ రెడ్డి ఏం విత్తితే అదే మొలు స్తుంది చెబుతు న్నారని.. మేము, మా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మంచిని విత్తుతున్నా రని, సంక్షేమం, అభి వృద్ధి మాకు శ్రీరామరక్ష అని, అదే మాకు రక్షగా నిలుస్తుంది అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. సుపరిపా లన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 33 వ వార్డు లో కార్యక్రమా న్ని ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ నిర్వహించారు. ఎమ్మెల్యే కందికుంట రాక సందర్భంగా మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఏడాది కాలం లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకా లాన్ని అందుతు న్నాయా ?లేదా? అని తెలుసుకోవడం జరిగింది. అలాగే ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజ ల్ని అడిగి ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రభు త్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం మాకు అందుతుందని ప్రజలు సంతోషంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తో పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. జగన్మో హన్ రెడ్డి జడ్పీ చైర్మన్ మా చెల్లి అంటున్నా రని.. ఆమెను మేము హెచ్చరిస్తు న్నామని చెల్లి అంటే జాగ్రత్తగా ఉండాలని, గతంలో చెల్లెలు సునీత రెడ్డి పరిస్థితిని చూడాల న్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు సిబిఐ జాప్యం చేస్తుందని, కేసు విచారణలో ఆలస్యం కాకుండా మాకు న్యాయం చేయాలని వైఎస్ వివేకా కుమార్తె సునీత రెడ్డి 175 మంది ఎమ్మెల్యేలకు రెండు సార్లు లేఖలు రాసి నట్లు ఎమ్మెల్యే తెలి పారు. సంవత్సర కాలంలో మేము చేసిన అభి వృద్ధిని ప్రజలకు వివరిస్తుండడంతో, సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన ప్రజలు తమకు హారతులు పడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. చెప్పిన సంక్షేమ పథకాలని అమలు చేస్తున్నామని ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ నిధులు కూడా రైతుల ఖాతాలలో జమ కావడం జరుగుతుంద న్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి ఆలో చన తీరు మారాలని ఎమ్మెల్యే హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దిల్షాదున్ని షా బాహవుద్దీన్, వైస్ చైర్మన్‌లు సుధారాణి, రాజశేఖర్ ఆచారి, టిడిపి నాయకులు, కౌన్సిలర్లు ఇస్మాయిల్, రమణ నాయుడు, హుస్సేన్ భాష, మునిరత్నం, అంజి, చౌదరి, నంద నాయక్ చంద్రశేఖర్, కిష్టప్ప, బండారం మురళి ,ఓం ప్రకాష్, మహబూబ్ బాషా,సిఏ ఇస్మా యిల్, చంద్రశేఖర్, కృష్ణమూర్తి, కాటం మనోజ్ తోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఉద్యోగాన్ని పనిగా కాకుండా సేవగా పరిగణించండి : ఆర్డీవో



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ పనిగా కాకుండా కమ్యూనిటికి సేవ చేసే భాగ్యంలా భావించి పని చేస్తే అందులో సార్థకత లభిస్తుందని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ తెలిపారు. గురువారం చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్, మిషన్ వాత్సల్య ,వైద్య ఆరోగ్యశాఖ సమీపంలో పుట్టపర్తి లోని మండల సమైక్య భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ పాల్గొన్నారు. పుట్టపర్తి డివిజన్ స్థాయిలో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఏ యన్ యం, యంయల్ హెచ్ఓ, ఆశా కార్యకర్తలకు లైంగిక మరియు పునరుత్పత్తి, ఆరోగ్యం మరియు హక్కులు గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కమ్యూనిటికి దగ్గరలో ఉండి సేవలు అందిస్తారని, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, అలాగే లైంగిక పునరుత్పత్తి హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఆరోగ్యం అనేది పూర్తి శారీరక, మానసిక సామాజిక శ్రేయస్సు యొక్క స్థితి మరియు వ్యాధి లేదా బలహీనత, పునరుత్పత్తి ఆరోగ్యం లేదా లైంగిక ఆరోగ్యం పరిశుభ్రత లేకపోవడం మాత్రమే కాదు జీవితంలోని అన్ని దశలలో పునరుత్పత్తి ప్రక్రియలు,విధులు వ్యవస్థను సూచిస్తుం దన్నారు. . పిల్లల లైంగిక దోపిడీని ఆఫ్‌లైన్ , ఆన్‌లైన్ లో దుర్వినియోగం జరగకుండా అవగాహన కల్పించడం, కౌమారదశలో ఉన్నవారిలో ఆన్లైన్ డిజిటల్ భద్రతా అవగాహన మరియు సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగాన్ని ప్రోత్సహించడం, పుట్టపర్తి డివిజన్‌లోని ప్రతి బిడ్డ కు సురక్షితమైన ఆరోగ్యాన్ని అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా సైబర్ భద్రత గురించి తెలిపే బుక్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సీఐఎఫ్ జిల్లా కోర్డినేటర్ కొండప్ప, డిసిపిఓ మహేష్,హెల్త్ చంద్రనాయక్, సుశీలమ్మ డిప్యూటీ హెచ్ ఈఓ లు రామ్మోహన్ హెల్త్ సూపర్వైసర్, సోసియల్ వర్కర్ ఆనంద్, పాల్గొన్నారు.

# నసనకోట పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా- ఎమ్మెల్యే



**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో తాము చేసిన అభివృద్ధి ప్రతి గ్రామంలోనూ కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ గంగంపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి ఇంటి వద్ద ఎమ్మెల్యే సునీతను ఆప్యాయంగా పలుకరిస్తూ తమ అభిమానాన్ని చూపారు. సంక్షేమ పథకాల విషయంలో అంతటా సంతృప్తి కనిపించింది. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆమె వివరించారు. బీసీ కాలనీలో 20లక్షలతో 4సీసీ రోడ్లు, విద్యుత్ పోల్స్, లైన్లు ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యాలు వంటి వాటి గురించి ప్రస్తావించారు. ఇటీవల నిర్వహించిన దుర్గమ్మ ఉత్సవాలపై గ్రామస్థులు సంతోషంగా వ్యక్తం చేశారు. కేవలం గంగంపల్లిని మాత్రమే కాకుండా నసనకోట పంచాయతీని నియోజకవర్గంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. త్వరలో 15ఎకరాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి మొక్కను సంరక్షించుకోవాలన్నారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉండాలన్నదే లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు.

# విష జ్వరాల నివారణకు వేగవంతమైన స్పందన

**- డి.చర్లపల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు.**

**-ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం వెంటనే స్పందన.**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండల పరిధిలో ఉన్న డి.చర్లపల్లి గ్రామంలో ఇటీవల విష జ్వరాలు (డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే జ్వరాలు) కేసులు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం అందిన వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. అరుణ్ కుమార్ నేతృత్వంలో వైద్య బృందం గ్రామాన్ని సందర్శించి, అత్యవసర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడంతోపాటు, ప్రతి ఒక్కరూ వారానికి కనీసం ఒకసారి నీటి తొట్టెలు, డ్రమ్ములను ఖచ్చితంగా శుభ్రపరిచి ఆరబెట్టాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల నివారణకు దోమతెరల వాడకం, వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం వంటి జాగ్రత్తలు తప్పనిసరి అని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో పలు చోట్ల ప్రజలు వారం రోజులకంటే ఎక్కువ సమయం నీరు నిల్వ ఉంచుతుండటంతో దోమల లార్వా వృద్ధి చెంది ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నట్లు వైద్య సిబ్బంది గుర్తించారు. దీంతో ప్రజలు వైద్య సిబ్బంది సూచనలు పాటిస్తూ, దోమల నియంత్రణ చర్యల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి వైద్యాధికారి డా. అరుణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్లు అశ్వర్థ నారాయణ, గౌరమ్మ, హెల్త్ ప్రొవైడర్ శ్రీదేవి, ఆరోగ్య కార్యకర్త డేవిడ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల విషయంలో సీఎం ఉదారంగా స్పందిస్తున్నారు

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్**



**రామగిరి మేజర్ న్యూస్** పేదలు కష్టాల్లో ఉన్నారంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఇద్దరికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రామగిరి గ్రామానికి చెందిన మస్లీల శంషాద్ కి 1లక్ష 15వేల 957రూపాయలు, గరిమేకలపల్లి గ్రామానికి చెందిన ఓబయ్యకి 35వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. వెంకటాపురంలోని తన నివాసంలో చెక్కులు అందజేయగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యం విషయంలో కష్టం ఉందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. ఇటు రాప్తాడు, అటు ధర్మవరం నియోజకవర్గాల్లో ఇప్పటికే ఎంతో మందికి ఇలా సాయం అందించారని చెప్పారు... ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ సుధాకర్ మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు టిడిపి యువ నాయకుడు కుంటిమద్ది మారుతి ప్రసాద్ టిడిపి సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాసులు గ్రామ కమిటీ అధ్యక్షులు విశ్వనాథ్ పూజారి అక్కులప్ప క్రాంతి గోరంట్ల రామంజి బట్టల ముత్యాలు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ బి కే శ్రీనివాసులు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# ఓల్డ్ గెస్ట్ హౌస్ ప్రాంగణాన్ని పార్క్‌గా అభివృద్ధి చేస్తాం

**- హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** చెత్తాచెదారంతో కూడి విష సర్పాలకు నిలయంగా మారిన మున్సిపాలిటీ ఓల్డ్ గెస్ట్ హౌస్ ప్రాంగణాన్ని పార్కుగా అభివృద్ధి చేస్తామని మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ పాదయాత్ర సందర్భంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం వెంటనే స్పందిస్తూ పరిష్కార చర్యలు ప్రారంభించింది. సిద్ధయ్యగుట్ట ప్రాంతంలోని ఓల్డ్ మునిసిపల్ గెస్ట్ హౌస్ ప్రాంగణం నుండి విషసర్పాలు వెలువడుతున్నట్లు అక్కడి ప్రజలు ఫిర్యాదు చేశారు. సంబంధిత అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలుజారీ చేశారు. దీంతో గురువారం ఉదయం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, మునిసిపల్ కమిషనర్ శ్రీ ప్రమోద్ కుమార్, ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భన సందర్భంగా అధికారులు ఆ ప్రదేశాన్ని తక్షణ శుభ్రపరిచేలా చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకూడదన్న లక్ష్యంతో ఆ ప్రదేశాన్ని ఒక చిన్న పార్క్‌గా అభివృద్ధి చేయడం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, సురక్షితమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం చేయడం కోసం అధికారులకు హరీష్ బాబు అనేక సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా అధ్యక్షులు ఓబులేష్, ఓం ప్రకాష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల బహిరంగ వేలం

**- ఎక్సైజ్ సీఐ చంద్రమణి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 19వ తేదీన పరిధిలోని వివిధ మద్యం కేసులలో పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ చంద్రమణి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసక్తి గలవారు బహిరంగ వేలములో పాల్గొనవచ్చునని తెలిపారు. వేలం ముగిసిన అనంతరం హెచ్ పాటదారులకు వాహనాలను అప్పగించడం జరుగుతుందని తెలిపారు.

## పేరూరులో డోర్ టు డోర్ కార్యక్రమానికి విశేష స్పందన



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం రామగిరి మండలంలోని పేరూరు గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పేరూరు కోకన్వీనర్ ఏ చిత్తరంజన్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను గూర్చి వారిని అడిగి తెలుసుకున్నారు అలాగే ప్రజల ప్రస్తుత సంవత్సరము గూర్చి వివరాలను అడిగి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డీ సుబ్బు, యూనిట్ ఇన్చార్జి శ్రీనివాసులు, యూత్ కార్యదర్శి రామాంజనేయులు, బూత్ కన్వీనర్ దాదా పీర్ ,చాంద్ బాషా , ద్రోణాద్రి, గంగన్న డీలర్, జనార్దన్, తెలుగుదేశం పార్టీ మల్లికార్జున, సి సురేష్, మురళి, దాదా, అతావుల్ల తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాత



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని యాదవ వీధి వేల్పుమడుగు ఆంజనేయులు గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. తదుపరి యువర్స్ ఫౌండేషన్ వారు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించి వారి కుటుంబ సభ్యుల సహకారంతో యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డి వై కుళ్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ టెక్నీషియన్ జి రాఘవేంద్ర, అప్తమలిక్ ఆఫీసర్ షేక్ సికిందర్ నేత్రాలను సేకరించడం జరిగింది. నేత్రదానానికి సహకరించిన సోదరులు వేల్పుమడుగు రాము స్టూడియో, ప్రసాద్ కు యువర్స్ ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ పాస్ట్ ప్రెసిడెంట్ వై కే శ్రీనివాసులు, డాక్టర్ సుబ్బారావు, కేతా లోకేష్ పాల్గొన్నారు.

## రోగులకు అల్పాహారం

**- శ్రీ సత్య సాయి సేవా సమితి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు దాదాపు 20 మందికి ఉదయం పాలు బ్రెడ్ బిస్కెట్స్ ను ఆసుపత్రి నర్సుల చేతి మీదుగా అందజేయడం జరిగిందని శ్రీ సత్య సాయి సేవ సమితి 2 సుభదాసు భజన మందిరం నిర్వాహకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సాయి సేవలో దాతగా ఎక్కాల సత్యనారాయణ, రాధా రాణి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి -2 చేస్తున్న సేవలు ఎంతోమందికి స్ఫూర్తినిస్తాయని తెలిపారు. నేడు దాతల సహాయ సహకారాలతో రోగులు, వైద్య చికిత్సలతో పాటు చక్కటి అల్పాహారమును తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. తదుపరి ఆసుపత్రి తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నైరా ఎరుడైట్ ఈ.ఎం. స్కూల్, విద్యార్థులకు రాష్ట్ర స్థాయి రోల్ బాల్ పోటీలకు ఎంపిక

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గొట్లూరులో గల నైరా ఎరుడైట్ ఈఎం స్కూల్, చెందిన విద్యార్థులు చార్విక్ దేవ్ (అండర్-11), గగన్ దీప్ (అండర్-11), ఫణి బాబు (అండర్-14), నంద కిశోర్ (అండర్-14), లోచన్ (అండర్-17) రాష్ట్ర స్థాయి రోల్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని కరెస్పాండెంట్ శ్వేత ప్రిన్సిపాల్ వెంకటేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కోచ్ భార్గవ్ పర్యవేక్షణలో జూలై 19 మరియు 20 తేదీలలో కాకినాడలో నిర్వహించబడుతున్న రాష్ట్ర స్థాయి రోల్ బాల్ పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ శ్వేత ప్రిన్సిపాల్ వెంకటేష్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు హార్దికంగా అభినందన శుభాకాంక్షలు తెలిపారు.



## కందుల విత్తన పంపిణీ



అమరాపురం మేజర్ న్యూస్: మండలంలోని అమరాపురం రైతు సేవ కేంద్రం, బసవనపల్లి రైతు సేవా కేంద్రాల్లో కందులు మరియు రాగులు చిరు సంచులను మండల కన్వీనర్ కృష్ణమూర్తి మరియు సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ ల సమక్షంలో మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ రైతు వీరపురం శివన్న కు కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రానికి ఒక క్వింటాలు కంది చిరు సంచులు రావడం జరిగిందని ఈరోజు పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ హనుమంతరాయప్ప, రఘు, కృష్ణమూర్తి, మంజన్న, ఎంపీటీసీ చంద్రప్ప, మాజీ సర్పంచ్ శకనప్ప, డీలర్ నాగరాజప్ప, రైతు సేవా కేంద్రం అధికారులు నరసింహమూర్తి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## 20న పెనుగొండకు తరలిరండి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఎం ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి బిక్షాలు ఈనెల 20న పెనుగొండకు వస్తున్నారని ఆయన పర్యటనను ఎం ఈ ఎఫ్ నాయకులు, ఎంఆర్పిఎస్ నాయ కులు ,మాదిగలు పాల్గొని విజయ వంతం చేయాలని ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్ కోరారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వ విధానాలపై చర్చించడంతోపాటు ఎస్సీ ఉప వర్గీకరణ ఉద్యోగ భద్రత పదోన్నతులు కొంచెం తీర్మానాలు, చర్చిం చడం జరుగుతుం దన్నారు. జిల్లాలోని మాదిగ ఉద్యోగులు, బహుజన సంఘాల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జాతీయ నాయకులు ఆనంద్, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివా సులు, ఉపాధ్యక్షులు చిన్నప్పయ్య పాల్గొన్నారు.

## వసతి గృహంలో సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓకు వినతి పత్రం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని బాలికల వసతి గృహంలోని సమస్యలు వెంటనే పరిష్కరించా లని ఎంపీడీఓ భాస్కర్ కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు.వసతిగృహంలో నీటి వసతి లేక బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్ తెలియ జేశారు.ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ వసతి గృహం చుట్టూ ముళ్లపొదలు ఉండడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గత రెండు రోజుల నుంచి నీటి వసతి లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాలికలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బాలికల వసతి గృహం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,వెంటనే ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ఔట్సోర్సింగ్ కార్మికులకు అండగా ఉంటాం

### – మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్

హిందూపురం మేజర్ న్యూస్: – స్థానిక మున్సిపాలిటీ లోని ఔట్సోర్సింగ్ పారిశుద్ధ కార్మికులు,ఇంజనీరింగ్ విభాగం కార్మికులు గత కొన్ని రోజులగా మున్సిపల్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్నారు.ఈ నేపథ్యంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున లు బాధిత కార్మికులతో మాట్లాడారు. పదవీ విరమణ పొందినవారు, విధుల్లో ఉండి చనిపోయినా వారి స్థానంలో కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంలో శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో ఇప్పటికీ 17 మంది కార్మికులు విధులకు తీసుకొనేందుకు సాంకేతిక సమస్యలు అధిగమించి కార్యరూపం తీసుకు వచ్చామని ఒక మూడు నాలుగు రోజుల్లో నియామక ఉత్తర్వులు అందజేస్తామని మిగిలిన వారివి కలెక్టర్, ఇన్చార్జి మంత్రుల సంతకాలు కాగానే మరో రెండు వారాల్లో మిగతా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వ పరంగా విధానాల విషయంలో ఆలస్యం అవుతుందన్నారు. ఇప్పుడు కార్యరూపం దాల్చిన సందర్భంలో మిగతా కార్మికులు విధులకు వెళ్లకుండా ప్రజలకు అత్యవసరమైన సేవలు అందించలేకపోతామన్నారు. రెండు మూడు రోజుల్లో మీ సమస్యల పరిష్కారం అవుతాయని అందరూ విధుల్లోకి వెళ్లాలని పేర్కొన్నారు.



# ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయిని పెంపొందించాలి..

### – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్..



పుట్టపర్తి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జీరో పావర్టీ, పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,( గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై అధికారులు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అధికారులు హాజరయ్యారు. వీసీ ద్వారా రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ విజయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలపై ప్రజాస్పందనల సంతృప్తి స్థాయిని పెంపొందించే విధంగా పురోగతి సాధించాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సూచించారు. సర్కులర్ ఎకానమీ క్లస్టర్స్ వంటి కార్యక్రమాల్లో జాప్యం లేకుండా పనులని పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గాల వారిగా ఎంఎస్ఎంఈ పార్కుల స్థల పరిశీలన, స్టోన్ ఫౌండేషన్ వంటి తదితర అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ సర్వీసులు,చెత్త సేకరణ, ఆర్టీసీ సర్వీసులు,రేషన్ పంపిణీ, దీపం 2.0 వంటి ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ పథకాలు సేవలపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజా స్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకంలో పెండింగ్ లేకుండా చూడాలన్నారు. స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి నెల మూడో శనివారం నో ప్లాస్టిక్ క్యాంపెయిన్ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు.వీసి అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, 4పాలసీ, బంగారు కుటుంబాలు, మార్గదర్శులు గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకంలో భాగంగా జిల్లాలో మిగిలిన వున్న గ్రామాలను కవర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## మానవత్వం చాటుకున్న అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో ఆటో నగర్, భగీరథ సర్కి ల్ నందు 70సం అనాధ వృద్ధుడు దాదాపు మూడు రోజుల నుండి ఏమి ఆహారం లేకుండా అనారోగ్యంతో బాధపడుతూ డివైడర్ దగ్గర పడుకుంటున్నారని అక్కడున్న ప్రజలు గమనించి, మానవ దృక్పథంతో మున్సిపాలిటీ సిబ్బందికి సమాచారం అందించారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు శానిటేషన్ సిబ్బంది ఆ వృద్ధునికి వారు తినడానికి ఆహారం, నీళ్లు అందజేశారు. కాలుకు గాయమై అనారోగ్యంతో బాధప డుతూ డివైడర్ లో ఉన్న వృద్ధుని చూసి అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గురువారం స్పందించి, వెంటనే 108 అంబులెన్స్ ద్వారా చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా కనబడితే వెంటనే మా ట్రస్ట్ సభ్యులను 96669 13062 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎండి ఎస్ అమన్, ప్రెసిడెంట్ సాదిక్, అరాఫత్, రిహాన్ పాల్గొన్నారు.

## డాక్టర్లతో రివ్యూ మీటింగ్



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణం లోని ఇందిరానగర్ నందు డిప్యూటీ జిల్లా మెడికల్ అధికారిని డాక్టర్ మంజువాణి పెనుకొండ డివిజన్ లోని డాక్టర్లలతో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సిడిఎస్ సిడి నందు 100% అచ్చివ్ మెంట్ ఉండాలి అలాగే ఆర్ సి హెచ్ ఇంప్రూవ్మెంట్, రెగ్యులర్ హాస్టల్ విజి ట్స్, ఫీవర్ అవుట్ బ్రేక్,క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లయితే హయ్యర్ సెంటర్స్ కు రెఫర్ చేయాలనీ తెలియజేసారు. సిరమ్ సర్వేలన్స్ ఇంప్రూవ్ చేయాలనీ అలాగే సెక్స్ రేషియో లో భాగంగా ఆడపిల్ల ల్ని పెంచుదాం ఆడపిల్లల్ని చదివిద్దాం అనే నినాదంతో ప్రజలకు అవగాహన పెంచాలని తెలియజేసారు. తదుపరి రివ్యూ లోపల ఇమ్యూనైజేషన్ 100% ఇంప్రూవ్ చేయాలనీ చెప్పారు.ఈ సమావేశం నందు డాక్టర్ పద్మజ మేడం తో పాటు డివిజన్ లోని అన్ని ఆరోగ్య కేంద్రాల డాక్టర్స్ అందరు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు అధ్యక్షునిగా గుర్రం లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల సహకార బ్యాంకు అధ్యక్షునిగా నాయనవారి పల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మీ నారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని సహకార బ్యాంకు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు సభ్యులుగా శింగనమలకు చెందిన ముంతా లక్ష్మీ,వెస్ట్ నరసాపురం గ్రామానికి చెందిన బండి బాలరాజు ప్రమాణ స్వీకారం చేశారు.బ్యాంకు సీఈఓ నారాయణ స్వామి వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ నారాయణస్వామి, సిబ్బంది రసూల్ ,కుళ్లాయి స్వామి, రమణయ్య టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ,సీనియర్ నాయకులు సి.వెంకటేష్ , మాసూలు చంద్రమోహన్ ,నాగముని, అక్బర్ , చెన్నయ్య,నాగేంద్ర,వెంకటేష్ ,ఎర్రిస్వామి పాల్గొన్నారు.

## సింగల్ విండో అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన చెన్నమ్మ

### – అభినందించిన పార్టీ నాయకులు



హిందూపురం మేజర్ న్యూస్: శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆశీస్సుల తో ఇటీవల చిలమత్తూరు మండలం సింగల్ విండో అధ్యక్షురాలు గా ఎంపిక కాబడిన పార్లమెంట్ తెలుగు మహిళ కార్యదర్శి చెన్నమ్మ నేడు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బాధ్యతలు తీసుకుని దస్త్రాలు లో సంతకం చేసారు. అనంతరం ఆమెను ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర ,నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాస్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ డి ఈ రమేష్ కుమార్, రాష్ట్ర కురవ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ తదితరులు సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షురాలు చెన్నమ్మ మాట్లాడుతూ శాసనసభ్యులు బాలకృష్ణ ఆశీస్సుల తో అధ్యక్షురాలు గా ఎంపిక చేసినందుకు బాలయ్య బాబు కి తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, చిలమత్తూరు మండలం నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ నాకు ఇచ్చిన బాధ్యతని సమర్థవంతంగా నిర్వహించి రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జి ఆకుల ఉమేష్ , ఎమ్మెల్యే పి ఏ బాలాజీ, ఐ టిడిపి అధ్యక్షులు రామాంజనేయులు, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి వెంకటలక్ష్మి ,కౌన్సిలర్ అయూబ్ పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

## - వైద్యుల తీరుపై తీవ్ర ఆగ్రహం - విధులకు డుమ్మా కొట్టిన సెక్యూరిటీ సిబ్బంది
## - వారి తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని బుధవారం అర్ధరాత్రి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం రాత్రి 11:30 నుంచి గురువారం తెల్లవారుజామున ఒంటిగంట 30 నిమిషాల వరకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోనే వివిధ విభాగాలను తనిఖీ చేశారు. వివిధ విభాగాలకు సంబంధించిన వైద్యులు కనీసం తమ విధులకు హాజరుకాకుండా ఇస్తాను సారంగా వ్యవహారంపై ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పర్యవేక్షణలో ఉండాల్సిన సెక్యూరిటీ సిబ్బంది సూపర్వైజర్ కూడా తమ విధులకు డుమ్మా కొట్టి వెళ్లిపోయినట్లుగా జిల్లా కలెక్టర్ గుర్తించారు. ఫార్మసీ విభాగంతో పాటుగా వివిధ సర్జికల్ విభాగాలను ఆయన తనిఖీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి నాలుగవ ఫ్లోర్ వరకు ఉన్న వివిధ విభాగాలలో చికిత్స పొందుతున్న రోగులతో ఆయన ప్రత్యేకంగా



మాట్లాడారు.

**దీపు బ్లడ్ బ్యాంక్‌కు రెఫర్ పై ఆగ్రహం**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉన్న బ్లడ్ బ్యాంక్ అందుబాటులో ఉండగా ప్రైవేటు బ్లడ్ బ్యాంక్ లకు రెఫర్ చేయడం పై ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలా వ్యవహరిస్తారంటూ వైద్యులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రోగులతో ప్రత్యేకంగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సేవలలో మెరుగైన పనితీరు ఉన్నప్పటికీ రక్త పరీక్షల నిమిత్తం బయటకు రెఫర్ చేస్తున్నారని ఆయన దృష్టికి రోగులు తీసుకెళ్లారు. దీనిపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర నివేదికను తనకు సమర్పించాలని ఆదేశం చారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నెలకొని ఉన్న పడుతున్న ఇబ్బందులకు నేపథ్యంలో వివిధ కథనాంశాలు పడతున్న నేపథ్యంలో ఎప్పటికప్పుడు వాటిని సరిదిద్దుకునేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్యుల తమ విధులకు డుమ్మా కొట్ట డంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తనకు ఈ అం శానికి సంబంధించి సంజాయిషి అందించాలని కోరారు.

# రాజకీయ కుట్రతో వైసీపీ నుంచి నన్ను సస్పెండ్ చేయించారు

**- బి.నవీన్ నిశ్చల్**

హిందూపురం మేజర్ న్యూస్: రాజకీయ కుట్రతోని కొంతమంది వైసిపి నాయకులు వైయస్సార్ పార్టీ నుండి సస్పెండ్ చేయించారని బి.నవీన్ నిశ్చల్ పేర్కొన్నారు. స్థానిక వైసీపీ నేత ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బి.నవీన్ నిశ్చ ల్ ను పార్టీ నుండి సస్పెండ్ చేసిన సందర్భంగా గురువారం స్థానిక పట్టణంలోని తన కార్యాలయంలో నవీన్ నిచ్చల్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సస్పెండ్ ను తీవ్రంగా ఖండించారు.తన అభిమానులతో కలిసి నవీన్ నిశ్చల్ విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు. పార్టీ అది నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధన కోసం హిందూపూర్ నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి బలోపేతానికి ఎంతగానో కృషి చేశాను. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలుకు పాల్పడలేదు. తన ఎదుగుదల ఓర్వలేక కొంతమంది నాయకులు కుట్ర పన్ని తన పై ఆరోపణలు చేసి సస్పెండ్ చేశారని అందు కు కొంతమంది పార్టీ పెద్దలు సహకరించారన్నారు.రాజకీయ కుట్రలో భాగంగానే వైసీపీ నుంచి నన్ను సస్పెండ్ చేయించారు.నా పై వైసీపీ అధిష్టానానికి తప్పుడు ఫిర్యాదులు చేసారు.వైసిపి లో నేను యాక్టివ్ గా వుండటం కొన్ని దుష్ట శక్తులకు నచ్చలేదు.వచ్చే ఎన్నికల్లో వైసీపీ టికెట్ నాకు దక్కుతుంది అనే ఉద్దేశం తో ఇప్పటి నుంచే నా పై కుట్ర లు అమలు



చేశారు.హిందూపురం నియోజక వర్గంలో ఎవరి బలం ఎంతో ప్రజలందరికీ తెలుసు.కార్యకర్తకు కష్టం వస్తె ఎవరు ముందు నిలబడతారో కూడా తెలుసు. గత ఎన్నికల ముందు నుంచే నా పై రాజకీయ కుట్రలు మొదలు అయ్యాయి.గత ఎన్నికల ముందు కొన్ని దుష్ట శక్తులు పార్టీలో చేరాయి.వైసిపి అధిష్టానం నన్ను సస్పెండ్ చేసినా నాకేమి నష్టం లేదు. నన్ను సస్పెండ్ చేయడం వల్ల పార్టీకి లాభమో ,నష్టమో తొందరలోనే పార్టీ అధిష్ఠానం తెలుసుకుంటుంది. నేను ఎక్కడ జగన్ మోహన్ రెడ్డి కి,పార్టీ కి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు.2013 నుంచి హిందూపూర్ నియోజక వర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేసాను.2014- 2019 మధ్య టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కూడా వైసీపీ క్యాడర్ నీ కాపాడుతూ వచాను.తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్టీఆర్ తనయుడు బాలకృష్ణ టిడిపి ఎమ్మెల్యేగా ఉన్న వైసీపీ నీ బలంగా నియోజక వర్గంలో నిలబెట్టాం. 2019,2024 ఎన్నికల్లో వైసీపీ టికెట్ ఇవ్వకపోయినా జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేశాను. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన ఇక్బాల్ ఇప్పుడు తెలుగుదేశం పార్టీ లో ఉన్నాడు.2024 ఎన్నికల్లో పోటీ చేసిన వాళ్ళు ఎంతకాలం వైసీపీ లో ఉంటారో తెలియదు.వరుసగా రెండు ఎన్నికల్లో టికెట్ ఇవ్వక పోయినా జగన్ మోహన్ రెడ్డి పై ఉన్న అభిమానంతో పార్టీ కోసం పనిచేశా.అయినా కొంత మంది తప్పుడు మాటలు విని నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.జగన్ మోహన్ రెడ్డి విలువలు ,విశ్వస నియతతో రాజకీయాలు చేయాలని చెబుతారు.ఆ విలువలు, విశ్వస నియతతోనే ఎన్ని ఇబ్బందులు వచ్చినా పని చేశాను.హిందూపూర్ నియోజక వర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నీ కొంత మంది నాశనం చేస్తున్నారు.నియోజక వర్గానికి దూరంగా ఉండే వాళ్ళ వల్ల పార్టీ కి లాభం లేదు.నన్ను నమ్ముకున్న క్యాడర్ నీ కాపాడుకోవాల్సిన బాధ్యత నాపైన ఉంది.నా క్యాడర్ కోసం ఎవరితో అయినా....ఎంత వరకు అయినా పోరాటం చేస్తా. మా కార్యకర్తలు, అభిమానులు రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకొమన్నా దానికి సిద్ధంగా వున్న. వైసిపి లో ఉన్న... లేక పోయినా నా కార్యకర్తల జోలికి వస్తె ఎవరిని వదిలిపెట్టేది లేదు అన్నారు. కార్యక్రమంలో ఆయన అభిమానులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుగా వైసీపీ నేతలు : ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అమలుకు వైసీపీ నేతలు అడ్డుగా మారారని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాల ఉద్యోగులు విధుల్లో చేరి మర్యాద పూర్వకంగా కలవడాన్ని కూడా వైసీపీ నేతలు ఓర్చుకోలేక రాజకీయం చేస్తున్నారని తెలిపారు. విమర్శించడానికి ఎటువంటి అవకాశం లేక మంచి ఏదో,చెడు ఏదో తెలియని ఒక అయోమయంలో ఇలాంటి విమర్శలు చేస్తున్నారని తెలిపారు. గతంలో బదిలీలు జరిగాయని ఉద్యోగులు వచ్చి నన్ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని అన్నారు. ప్రజా సమస్యల పైన అనునిత్యం స్పందించి తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని సూచిస్తూ వెన్నుతట్టి పంపడం జరిగిందని తెలిపారు.కానీ ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని, వైసిపి నేతలు ఎందుకు విమర్శిస్తున్నారంటే సుపరిపాలలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం విజయవంతం అవుతోందని వారు కుళ్ళుకుంటున్నారని తెలియజేశారు. మంచి స్పందన వస్తోందని అధికారులందరూ బాగా పాల్గొని ప్రజా సమస్యల పైన స్పందించి తగు సూచనల ద్వారా సమస్యల పరిష్కారం జరగడం అది చూసిన ప్రజలు ఆనంద వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మంచి పరిపాలన అందిస్తున్నారని, మన్నల్ని పొందుతూ ముందుకు వెళ్తున్నటువంటి కూటమి పరిపాలన పైన కేవలం



బురద జల్లడమే వైసిపి నేతల పని అన్నారు. మా కార్యక్రమం అనేటువంటి ఒక ప్రజా స్పందన లేనటువంటి కార్యక్రమానికి వైసీపీ నేతలు శ్రీకారం చుట్టారు. ఉద్యోగులు తమ విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ చక్కగా పని చేసుకుంటూ ఒకటవ తేదీన జీతాలు అందుకుంటూ ఆనందంగా ఉన్న ప్రభుత్వం అన్నారు. మండలాధికారులందరూ సహకరించాలని బండారు శ్రావణి శ్రీ ఆదేశాలు జారీ చేశారు. నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్నటు వంటి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఆమె తెలియజేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు

# సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల పల్లెనిద్రలు

## - పల్లెనిద్ర కార్యక్రమాలలో ఆయా పోలీసులు
## - గ్రామాల్లోని తాజా సమస్యలపై దృష్టి... పరిష్కారానికి కృషి

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలు/ కాలనీలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడి తాజా సమస్యలపై ఆరా తీశారు. సమస్యలు తీవ్రం కాకుండా ప్రారంభ దశలోనే పరిష్కారానికి కృషి చేస్తున్నారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండేలా అందరూ కృషి చేయాలి. అల్లర్లు, గొడవలకు దూరంగా ఉంటూ సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని... ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మత్తు పదార్థాల అనర్థాలు సైబర్ మోసాలు గురించి అవగాహన చేశారు. డిజిటల్ అరెస్టు, లోన్ యాప్ ఫ్రాడ్స్, ఏపికె ఫైల్స్ ఫ్రాడ్స్ , తదితర మోసాలు గురించి వివరించారు. డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని...అపరిచితుల కాల్స్ లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని ప్రజలకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కలిగించారు.



# ఎమ్మెల్యే కాలవకు సన్మానం

**- సన్మానించిన షేక్ ఫాతిమా పక్రుద్దీన్ సాబ్ కుమారులు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలానికి ముస్లిం మతానికి సంబంధించిన గవర్నమెంట్ ఖాజీని ప్రభుత్వం నియమించింది. ఇందుకుగాను కనేకల్ పట్టణానికి చెందిన సయ్యద్ అబ్దుల్ వహాబ్ కాద్రి కుమారుడైన ఈసయ్యద్ ఖాజీం బాషా ఖద్రినీ ప్రభుత్వము నియమించింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఫాతిమాభి షేక్ ఫక్రుద్దీన్ సాబ్ దంపతుల కుమారులు తెదేపా యువ నాయకులు షేక్ గౌస్ షేక్ ముజ్జు మరో సీనియర్ నాయకుడు ఎం సి శర్మాస్ తో పాటు 50 మంది ముస్లిం సోదరులతో కలిసి రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కాల్వ శ్రీనివాసులు స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. తనపై నమ్మకం ఉంచి ప్రభుత్వ ఖాజీగా నియమించినందుకు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులకు మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ షేక్ ఫక్రుద్దీన్ సబ్ ఫాతిమా బీ మాజీ ఎంపీపీ కి కృతజ్ఞతలు తెలిపారు. నా మీద ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు ముస్లిం మతానికి అనుగుణంగా నడుచుకుంటూ నాకు ఇచ్చిన పరిధిలోనే సేవ చేస్తానని అన్నారు. ఆంధ్ర నుంచి కాక కర్ణాటక బళ్లారి నుంచి కూడా ముస్లిం పెద్దలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వినాయక నిమజ్జన ఘాట్ స్థలాన్ని పరిశీలించిన గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంత కల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మ నూరు జయరాం సోద'రుడు గుంతకల్లు ఇం చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి రా నున్న వినాయక చవితి సందర్భంగా వినాయక నిమజ్జన ఘాట్ స్థలాన్ని తహశీల్దార్ రమాదేవితో కలిసి పరిశీలించారు. వినాయక ఉత్సవ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రత్యేక ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు పట్టణంలోని బండారు నగర్ మరియు మార్కెట్ యార్డ్ ప్రదేశంలో వినాయక ఘాట్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ ముక్కన్న గారి గుణ శేఖర్, మండల కన్వీనర్ బండారు రామన్న చౌదరి, ప్రధాన కార్యదర్శి షేక్ ఫజులు, యుగంధర్ చౌదరి, చిప్పగిరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా త్వరలో చైతన్య సదస్సు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు దోపిడీకి వ్యతిరేకంగా త్వరలోనే నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో చైతన్య సదస్సును నిర్వహిస్తున్నట్లు ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జన్నే చిరంజీవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణంలో చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ సామాజిక రంగంలో అభివృద్ధి సాధన కోసం విద్యార్థులు పోరాడాలన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తూ.... ప్రభుత్వ విద్యను విద్యార్థులకు దూరం చేస్తున్నాయని విమర్శించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ధ్వజమెత్తారు. అధిక ఫీజులకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న సదస్సుకు విద్యార్థులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోగౌరవాధ్యక్షుడు హనుమంతు, రాయలసీమ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కడపలవారి సొసైటీ అధ్యక్షుడుగా బడా రాజారెడ్డి



తనకల్లు, మేజర్ న్యూస్ :మండలంలోని పెద్ద కడపలవారిపల్లి సొసై టీ అధ్యక్షుడిగా బడా రాజారెడ్డి, డైరెక్టర్లు ఉత్తన్న నాయక్, లక్ష్మన్న లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నూత నంగా ఎన్నికైన సింగల్ విండో అధ్యక్షుడు రాజారెడ్డి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నిక సహకరించిన తెలుగు దేశం పార్టీ మండల నాయకులకు, కార్య కర్తలకు ధన్యవాదాలు తెలిపారు. నూతన అధ్యక్షుడికి దుశ్యా లువలు కప్పి, పూలమాలతో పార్టీ నాయకులు సన్మా నించారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, కోటిరెడ్డి మండల ఉపాధ్య క్షుడు బ్రహ్మానంద రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, మాజీ సర్పంచ్ గోవిందు, సోంపాలెం నాగభూ షణ, క్లస్టర్ ఇంచార్జ్ పిజి మల్లికార్జున, రమణయ్య, మల్లె పూల రవి, శ్రీధర్ రెడ్డి, పనికర్ రెడ్డి, ప్రతాప రెడ్డి, షాకి సెంటర్ నరసింహులు, హరినా యక్, శ్రీరాములు నాయక్, మాజీ సర్పం చ్ ఈశ్వర్ రెడ్డి, మా భాష, ఫకీర్ సాబ్, వాల్మీకి అశోక్, నాగ రాజు, నాగభూషణం, రమణ, శివరాం, ఆనంద్, మౌల, రమణ రెడ్డి, వెంకట రమణ, ఇస్మాయిల్, లోకేశ్వర్ రెడ్డి, నారాయణస్వామి, లక్ష్మన్న, వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

**నల్లమాడ, మేజర్ న్యూస్:** మండల పరిధి లోని దొన్నికోట గ్రామంలో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సుపరిపాల నలో తొలి అడుగు కార్యక్రమంలో గురువారం భాగం గా టీడీపీ నాయకులు ఇంటింటికి కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నే నాయకులు గడప గడపకు తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమం పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కా రమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని ఏపీలో అగ్రస్థానంలో నిలపడమే ధ్యేయంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్నారు అని స్పష్టం చేశారు. కార్య క్రమంలో సింగల్ విండో డైరెక్టర్ యన మల చిన్న గంగులప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు తమ రక్తం గ్రూపు తెలుసుకోవాలి

**- గుత్తి సోమదాసు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులందరూ కూడా రక్త పరీక్షలు పొంది, వారి గ్రూపును తెలుసుకోవాలని గుద్దిటి సోమదాస్ తెలిపారు. ఈ సందర్భంగా కేశవ నగర్ లో సోమదాసు వైట్ హౌస్ ప్రాంగణమునందు మెహర్ బాబా ప్రేమికుల శాశ్వత వైద్య శిబిరముల సేవా సంస్థ తరఫున ఎమ్మెల్యే పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్, గాలి గంగరాజు, శివయ్య, మెహర్ బాబా సుజాతమ్మ, ఆర్డీటి రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సీనియర్ నాయకులు డాక్టర్ సత్య నిర్ధారణ అధ్యక్షతన జరిగింది. తదుపరి విద్యార్థులకు రక్త పరీక్ష అవసరాలు -స్వచ్ఛంద సంస్థల పాత్ర అనే అంశంపై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను, ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు.

## విద్యార్థి ప్రతినిధుల ఎన్నికలు

**- రిషి పాఠశాల**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రిషి పాఠశాలలో విద్యార్థుల ప్రతినిధుల ఎన్నికలు ఉత్సాహ బరితంగా జరిగాయి. అనంతరం ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడంలో ఈ ఎన్నికల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతినిధి పదవుల కోసం పలువురు విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. అనంతరం ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ అందరూ ఓటు హక్కును విని యోగించుకున్నారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు బాధ్యతాయుత ఆలోచనలు ఇవి అలవర్చుకునేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. డీన్ భాస్కర్, సిఏఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించండి

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండలం ఆదర్శ పాఠశాల యందు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను భర్తీ చేయవలసినదిగా ఉన్నతాధికారులకు, తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి నకు విద్యార్థుల తల్లిదండ్రులు ఓ ప్రకటనలో తెలిపారు. యాడికి మోడల్ స్కూల్ నందు పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు లేనందువల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ వారన్నారు. గణితము, సైన్సు, సోషల్ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారన్నారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశములో కూడా ప్రిన్సిపాల్ ను సమస్య తీవ్రత గురించి చర్చించామన్నారు. అయితే ప్రిన్సిపాల్ ఆ సమావేశాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయుల భర్తీ విషయమై భరోసా ఇవ్వలేదన్నారు. తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత ఉపాధ్యాయులను సకాలంలో నియమించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## బదిలీపై వెళుతున్న అధికారులకు ఘన సన్మానం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ఎంపీడీవో సమావేశ భవనం నందు గురువారం బదిలీపై వెళ్తున్న రెవెన్యూ అధికారులను తహసిల్దార్ ప్రతాపరెడ్డి పూలమాలలతోనూ శాలువాలతోను ఘనంగా సన్మానించారు. యాడికి మండల తహసిల్దార్ కార్యాలయం నందు విధులు నిర్వర్తిస్తూ, బదిలీపై వెళ్లిన పౌర సరఫరాల డిప్యూటీ తాసిల్దార్ ఎం కే సూర్యనారాయణ, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లను సన్మానించారు. అనంతరం తహసిల్దార్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ వీరితో ఉన్న అనుబంధాన్ని, వారితో కలిసి చేసిన సేవలను గుర్తు చేసుకొన్నారు.

## హిందూపురంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి, శ్రీ సత్య సాయి జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా హిందూపురం పట్టణానికి చెందిన ఆర్య ఈడిగ నవీన్ గౌడ్ (చంటి) కలవడం జరిగింది. హిందూపురం పట్టణంలో ఈడిగ సామాజిక వర్గానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మంత్రికి విన్నవించడం జరిగింది.మంత్రి సానుకూలంగా స్పందించారు.

## క్షయ వ్యాధిపై అవగాహన అవసరం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : క్షయ వ్యాధి పట్ల నిర్లక్ష్యము వహించరాదని ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, డిటిసి సూపర్వైజర్ ఆబీద్ భాషా ఆయన ఆధ్వర్యంలో బుక్కపట్నం మండల పరిధిలోని ధూపం పల్లి గ్రామంలో గురువారం క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము , పౌష్టికారము కొరకు రూ 6000 ఇస్తారని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సి వై టి బి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేస్తారని తెలిపారు. వ్యక్తి గత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సురేష్ ఎమ్మెల్యే హెచ్ పి సుమలత టీబి హెచ్వి రాజేశ్వరి ఆశాలు రామలమ్మ చంద్రావతి చిన్ని 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్ కి వచ్చి, చెవిటి మూగ వ్యక్తి అదృశ్యం



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : తాడిపత్రి సమీపంలోని పడమల గ్రామానికి చెందిన రామకృష్ణ (36) నేడు అనంతపురం సర్వజన ఆసుపత్రికి సదరం సర్టిఫికెట్ కోసం వచ్చి ,అదృశమయాడని, సర్టిఫికెట్ పరిశీలన కోసం వచ్చిన అతను కనబడడం లేదని నేడు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో బంధువులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు.

## పట్టపగలే పట్టణంలో రెండు ఇళ్లలో చోరీ

### – పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు



మడకశిర, మేజర్ న్యూస్:శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న రెండు ఇళ్లలో గురువారం పట్టపగలే దొంగలు చోరీ కీ పాల్పడ్డారు. చోరీ జరిగిన బాధితుల ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ నగేష్ బాబు విచారించగా ఇంట్లో ఉన్న మొత్తం బంగారం అదేవిధంగా 70 వేల రూపాయల నగదును దొంగలు దోచుకెళ్లారని బాధితులు తెలిపారు.. ఈ సందర్భంగా బాధితుడు నాగేంద్ర తమ ఇంటికి తాళంవేసి బ్యాంక్ దగ్గర పనుల నిమిత్తం వెళ్ళగా మధ్యాహ్న సమయంలో దొంగలు రెండు ఇళ్లలో ఉన్న మొత్తం బంగారం 70 వేలు నగదు దోచుకెళ్లారని బాధితులు ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ నగేష్ బాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన రామలింగారెడ్డి



బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్:కర్నూలు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి (కోడుమూరు నియోజకవర్గ పరిశీలకుడు) కాటప్పగారి రామలింగారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుత శింగనమల నియోజకవర్గం కమిటీలపై, పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆయన చర్చించారు.

# రాష్ట్రానికి సంపద సృష్టికర్త : ముఖ్యమంత్రి చంద్రబాబు

### – ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు – ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : గత ఐదేళ్ల వైసిపి పాల నలో అమరావతి రాజ ధాని, పోలవరం ప్రాజె క్టు నిర్మాణాన్ని పూర్తిగా నాశనం చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. మండలం లోని మిట్టపల్లి పంచా యతీ వణుకువారి పల్లిలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన కార్యక్రమంలో భాగంగా గురు వారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటిం టికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వెల్లడించారు. మిట్ట పల్లి పంచాయతీ వణుకు వారిపల్లికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాల నలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశార న్నారు. కూటమి ప్రభు త్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజ ధాని ,పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పను లు వేగంగా జరుగుతు న్నాయన్నారు. ఎన్ని కలకు ముందు టిడిపి ప్రజలకు ఇచ్చిన హామీ ల్లో తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ.15 వేలు ప్రభుత్వం జమ చేస్తోందని తెలిపారు. ఎన్నికల హామీల్లో ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నారు. అంతే కాకుండా త్వరలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.20వేలు పంట పెట్టుబడి సాయం కింద తొలి విడతగా 7000 రూపాయలు రైతు ఖాతాలో అందజేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. మరో 20 ఏళ్లు రాష్ట్రంలో చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి గా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకొంటున్నారని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం కొనసాగిందని మరో 50 ఏళ్లు అభివృద్ధిలో రాష్ట్ర వెనుకబడిం దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని కొనియాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపి లో అభివృద్ధి జరుగుతుందని మరో ఐదేళ్లలో అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా మారుతుందన్నారు. వణుకు వారి పల్లి లో వైసీపీ సర్పంచ్ నిర్వాకంతో గ్రామంలో కనీసం తాగడానికి నీళ్లు కూడా అందడం లేదని ఎమ్మెల్యే దృష్టికి పలువురు మహిళలు తీసుకొచ్చారు. తప్పకుండా నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అక్క డే ఉన్న ఎంపీడీవో , ఆర్డబ్ల్యూఎస్ అధికా రులకు ఎమ్మెల్యే నీటి పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ఓడి చెరువు మండ లంలో 108 సర్వీసు సకాలంలో ప్రజలకు సేవలు అందించడం లేదని , 108 వాహన సిబ్బంది నిర్వాహకం వల్ల తన కుమారుడు ముబారక్ ప్రాణపా యస్థితికి చేరుకు న్నారని ఇనగలూరు చెందిన మౌలాసాబ్ ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. తప్పకుండా ఈ విషయంపై జిల్లా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి అందుకు బాధ్యులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూట మి పార్టీల నాయకులు టిడిపి మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర , సహకార సొసైటీ నూతన అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా ,బోయపల్లి శివారెడ్డి , మాజీ మండల కన్వీనర్ రాజారెడ్డి ,జెరీపిటి అంజనప్ప , పీట్ల సుధాకర్ , మల్లాపల్లి కళ్యాణి , ఓబుల్ రెడ్డి , మున్నాఫ్ , వెంకట రంగారెడ్డి , నిజాం ఖాన్ , లక్ష్మీనారాయణ రెడ్డి , చంద్ర ,సుధాకర్ నాగేంద్ర ,జాకీర్ సాబ్, బాలకృష్ణ రెడ్డి , కొత్త సుధాకర్ రెడ్డి ,కంచి సురేష్ గంటా శ్రీనివాసులు ,సుధాకర్ , ఆరిఫ్ ఖాన్ ,కుమార్ రాయల్, నాగరాజు , సుభాషిని ,నాగవేణి ,మస్తానమ్మ ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు సిబ్బందిపై ఆర్ఎంఓ పెత్తనంపై ఆగ్రహం..!

### – తమకు విధులు కేటాయించడంపై సంబంధిత హెచ్ఓడి అసహనం
### – పర్యవేక్షణను గాలికి వదిలి ఇతర వ్యవహారాలపై ఆసక్తి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ వ్యవహారంలో ఆర్ఎంఓలా పెత్తనంపై ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తీవ్ర నిరసన ఆగ్రహం వ్యక్తం అవుతుంది. రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ వ్యవహరించి ఆసుపత్రిలో 24 గంటలపాటు అందు బాటులో ఉండి జరిగే ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు తీర్చాల్సిన ఆర్ఎంవో ప్రస్తుతం డమ్మీ ఆర్ ఎం ఓ కేవలం నామమాత్రంగానే వ్యవహరిస్తున్నారు. డిప్యూటీ ఆర్ ఎం ఓ గా వ్యవహరిస్తున్న ఓ అధికారిని సర్వం తానే పెత్తనం చాలా ఇసన్నట్లు వ్యవహరిస్తూ ఉద్యోగుల పట్ల తన బలవంతమైన వ్యవహారంతో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.




#### రోస్టర్ వ్యవహారంలో తల దూర్చి తీవ్ర ఇబ్బందులు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉద్యోగులు సిబ్బందికి సంబంధించి రోస్టర్ వ్యవహారంలో ఆర్ఎంఓ కు ఎలాంటి సంబంధం లేకపోయినా గతంలో ఇక్కడ వ్యవహరించిన ఉన్నతాధికారి అలసత్వం తన బానిసత్వపు వ్యవహారంతో పెత్తనం మొత్తం ఆమె చేతికి అందించారు. దీంతో తనకు అడ్డు అదుపు లేదని చెలరేగిపోతూ ఉద్యోగులు సిబ్బందికి సంబంధించి రోస్టర్ లో తల దూర్చి వారిని అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది.

రోస్టర్ వ్యవహారంలో తలదూర్చడంపై ప్రధానంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఆదాయ వనరుగా ఉన్న విభాగాలలో ఆదాయాన్ని సమకూర్చు కునేందుకు సంబంధిత ఉద్యోగులు సిబ్బంది ఆమెకు పెద్ద ఎత్తున డబ్బులు ముట్టజెప్పడంతో వారికి తాన అనుకూలమైన ప్రదేశాలలో విధులను కేటాయిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంది. ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఈ వ్యవహారంపై తీవ్రమైన దుమారం రేపుతోంది. ఇందుకు సంబంధించి ఆయా విభాగాలలో ఉన్న కొందరు ఉద్యోగులలోని బ్రోకర్లు ఈ వ్యవహారంలో ఆమెకు పూర్తి సహకారాన్ని అందిస్తూ ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా మండిపడుతున్నారు.

ఇంతే కాకుండా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల ఆమె వారికి అండదండలుగా ఉంటూ వారిని ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రి నుంచి సూపర్ స్పెషాలిటీకి మార్చడం మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించడంలో సిద్ధహస్తురాలిగా మారడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో దుష్ట శక్తి వ్యవహారం ఆసుపత్రి వ్యవహారాలలో తల దూర్చడం పై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆమె వ్యవహరిస్తున్న తీరుతో సంబంధిత శాఖల హెచ్వోడీలు ఆమెపై అసహనం వ్యక్తం చేస్తూ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి వ్యవహారంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఉద్యోగులపై పెత్తనాన్ని పూర్తిగా నివారించాలని కోరుతున్నారు.



## శ్రీ చాముండేశ్వరి దేవికి సామూహిక కుంకుమార్చన పూజలు..

మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండలం నీలకంఠాపురం దేవస్థానంలో శ్రీ చాముండేశ్వరి జయంతి సందర్భంగా అమ్మవారికి భక్తులు కుంకుమార్చన,మరియు ప్రత్యేక పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజల అనంతరం భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సింగల్ విండో అధ్యక్షునిగా బాధ్యతల స్వీకరణ



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు నూతన సింగల్ విండో అధ్యక్షునిగా మాజీ మండల కన్వీనర్ గణేష్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డైరెక్టర్లుగా జనసేన నాయకులు ధనుంజయ మరియు తెదేపా మైనారిటీ నాయకుడు దాదా పీర్ వారితో పాటు బాధ్యతలు స్వీకరించారు. వారు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిలు ఎంపిక చేసి ఈ బాధ్యతలను అప్పగించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ వంతు కృత్తి కృషిగా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి రైతుల అభివృద్ధికి సహకార బ్యాంక్ అభివృద్ధికి తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈఓ మంజునాథ్ ఎక్స్ సీఈఓ గురుమూర్తి, ఎంపిటీసీ చంద్రప్ప సహకార సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, క్లర్కు దేవరాజు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

మడకశిర మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం లోని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అదేవిధంగా సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 27,28 తేదీలలో కదిరి లో నిర్వహిస్తున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం వారు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సత్యసాయి జిల్లాలోని కదిరి, పుట్టపర్తి, పెనుగొండ, హిందూపురం, ధర్మవరం, మడకశిర ప్రాంతాలలో జరిగిన ప్రజా పోరాటాలు మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దృష్టిని ఆకర్షించి కదిరి ప్రాంతాన్ని మరో మాస్కోగా ఆయన పేర్కొనడం జరిగిందన్నారు. ఈ ప్రాంతాలలో అనేక ప్రజా పోరాటాలను కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో గతంలోని జరిగాయని ఈ ప్రాంతాలలో అనేకమంది యోధులు భూమికోసం, సామాజిక సమానత్వం కోసం, విద్యా, వైద్యం కోసం అనేక చారిత్రాత్మకమైన ప్రజా పోరాటాలు చేశారన్నారు. అటువంటి యోధుల స్ఫూర్తితో నేటికీ విలువలతో కూడిన రాజకీయాలను కొనసాగిస్తున్న పార్టీగా సిపిఎం నిలిచిందన్నారు. ఈ సందర్భంగా మహాసభలకు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు యోగానంద్, కెవిపిఎస్ మండల అధ్యక్షులు మానురు గోవిందప్ప,కెవిపి ఎస్ నాయకులు, సభ్యులు, మండల కార్యదర్శి మేలవాయి .రవి., ముత్యాలు., కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### వచ్చే వారంలో ఉరవకొండ, తాడిపత్రిలో

# ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించేందుకు చర్యలు

### - వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్‌కి వివరించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, ఎంఎస్ఎస్ఈ పార్కులు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజనపై 5 సూచనలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, డిఆర్ఓ ఏ.మాలోల, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ జిల్లాలోని ఉరవకొండ, తాడిపత్రి నియోజకవర్గాల్లో వచ్చే వారంలో ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. ఉరవకొండ, తాడిపత్రి నియోజకవర్గాల్లో ఒక్కో చోట 20 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే వారంలో వాటి ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా పూర్తి



చేస్తామన్నారు. సిఐఐ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న మోడల్ కెరీర్ సెంటర్ కోసం నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో అవసరమైన భవనాన్ని గుర్తిస్తున్నామని తెలియజేశారు. అనంతరం మోడల్ కెరీర్ సెంటర్ కోసం నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, ఏపీఐఐసి మేనేజర్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా విజయభాస్కర్



పరిగి మేజర్ న్యూస్:పరిగి మండల నూతన డిప్యూటీ ఎంపీడీవో గా గురు వారం బాధ్యతలు స్వీ కరించిన విజయ భాస్కర్ కి స్థానిక నాయకులు, అధికారులు ఘనంగా సన్మానించి సాదర స్వాగతం పలికారు. కార్యాలయంలోనే సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదోన్నతి మీద పరిగి లోనే డిప్యూటీ ఎంపీడీవోగా ఎంపికయ్యారు. కార్యాలయంలో అధికారులు కూటమి ప్రభుత్వం మండల కన్వీనర్ గోవిందరెడ్డి పూలమాలలతో సత్కరిం చారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని సమస్యల పరిష్కా రానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.అనంతరం ఎంపీడీవో రెడ్డప్ప ఏవో అశ్వత్తప్ప అరుణ సంజప్ప ఆదినారాయణ తిప్పన్న రమేష్ ఆనంద్ ఏపీఓ అప్పస్వామి నాయుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు.

## తెదేపాలో చేరిన నాయకులు

### - పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని యూ, రంగాపురం గ్రామానికి చెందిన పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీని వీడి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు. స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయంలో గురువారం పార్టీలోకి చేరిన నాయకులకు ఆయన పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గ అభివృద్ధికీ ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమం సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి, మంజునాథ్, రఘురాం, తెదేపా నాయకులు, కాసిం, శినా, అంజి, ఖాసిం సాబ్, ఇమామ్ సాబ్, ఆరిఫ్, సయ్యద్ హుస్సేన్, హుస్సేన్, దస్తగిరి, నూరుల్లా, కరీం, చాంద వాజిద్, తిమ్మరాజు, వెంకటరమణ అప్ప, దినేష్, హిమావు, షబ్బీర్, నరసింహమూర్తి, కోరల గౌడు, నాగరాజు, మేళవాయి రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలను, మార్గదర్శులను గుర్తించండి..

### - కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి. మేజర్ న్యూస్:- పి4 కార్యక్రమాన్ని ప్రధానంగా తీసుకొని గ్రామ సభలలో బంగారు కుటుంబాలను, మార్గదర్శులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులకు, సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పి4 కార్యక్రమంపై, బంగారు కుటుంబాలు, మార్గదర్శకులు గుర్తింపు అంశంపై ఆర్డిఓ లతో, సచివాలయ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి జిల్లాలోని అన్ని మండలాల గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి బంగారు కుటుంబాలను, మార్గదర్శులను గుర్తించాలన్నారు. బంగారు కుటుంబాలు ఎన్ని, అర్హత లేని వాటిని గుర్తించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. బంగారు కుటుంబాల నమోదు, డిలేషన్స్ జాగ్రత్తగా చేయాలన్నారు. గ్రామంలో ఎంత జనాభా ఉన్నది తెలుసుకొని బంగారు కుటుంబాలను గుర్తించాలన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై మానిటరింగ్ చేయాలన్నారు. పి4 కార్యక్రమాన్ని ప్రధానంగా తీసుకొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సిపిఓ విజయ్ కుమార్, పుట్టపర్తి, ధర్మవరం, పెనుగొండ, కదిరి ఆర్డీవోలు సువర్ణ, మహేష్, ఆనంద్ కుమార్, ఎస్ ఎస్ వి శర్మ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ తాగునీటి బోర్ స్టాటర్ చోరీ



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హేమా వతి గ్రామ పంచా యతీ ఉప్పరహట్టి గ్రామంలో తాగునీరు సరఫరా చేయుటకు పంచాయతీ వారు గోవిందజ్జ తిమ్మన్న పొలం, తిమ్మరాయప్ప మరియు జయప్ప అను రైతులు పోలాల సమీపంలో నిద్రగట్ట చెరువులో వేసిన బోరుబావి కి సంబంధించిన ఆర్డబ్ల్యూఎస్ స్కీమ్ స్టార్టర్ ను వారం రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేయడం జరిగిందని స్థానిక పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలకు తాగునీరు సరఫరా చేయలేక పోతుందామని ఆవేదన వ్యక్తం చేశారు. అలానే గురువారం సదరు బోరుబావి ఉన్న ప్రాంతంలో విచారణ చేయగా మేము ఎవరూ చూడలేదని కావాలంటే పోలీసులకు పిర్యాదు చేయండి అని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది. తదుపరి కొత్త స్టార్టర్ కొనుగోలు చేసి తాగునీటి సరఫరా చేస్తామని పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు తెలిపారు.



## ప్రగతి రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం మహాసభ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం ప్రగతి రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ నాల్గవ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎఫ్ ఎకాలజీ సీబీఓ కోఆర్డినేటర్ భాస్కర్ బాబు, ఎఫ్ పి ఓ మేనేజర్ రమేష్ బాబు, ఎంటిఎల్ భవాని, సీఈవో హరీష్ మరియు మండల సిబ్బంది పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సభ్యులు తో కలిసి జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థన కీర్తన ఆలపించారు. అనంతరం డిఆర్ వైవి మల్లారెడ్డి సందేశం వాటా దారులకు రైతులకు చదివి వినిపించారు. అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడుతూ స్వయం సహకారంతో రైతులు పండించిన పంటను ఉమ్మడిగా సేకరించి టోకు ధరలు అమ్ముట లేద శుద్ధిచేసి విలువ జోడించి మార్కెట్ ను లాభసాటిగా నిర్వహించడం. రైతులకు అవసరమైన విత్తనాలను వ్యవసాయ పనిముట్లను సరసమైన ధరలకు అందించడం ఎఫ్ఈఓ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మహా సభలో 2024- 25 సంవత్సరాలలో చేపట్టిన కార్యక్రమాల గురించి, 2025-26 కార్యచరణ ప్రణాళిక గురించి, 2025-26 ఆడిటర్ నియమకంపైన, ప్రతి వాటాదారుడు 5 జిటిఎల్ పంట అమ్మకాలు పైన, రైతు అంగడిలో సంవత్సరం కనీసం 15 వేల రూపాయలు వ్యాపారంపైన, అనంత సమృద్ధి ప్రోడక్ట్ కొనుగోలు పైన వాటదారులతో చర్చించడం జరిగింది. వ్యాపార లావాదేవీలు జరిపిన సభ్యులను సభలో అభినందించారు. అనంతరం పాలక వర్గ సభ్యులతో వాటాదారులతో ప్రమాణస్వీకారం చేయించారు.

## ఇళ్లలో చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మధ్యప్రదేశ్ చెడ్డి, బిల్ల, నంద్యాల గ్యాంగ్ ల సంచారం

### దొంగల ముఖ చిత్రాలను విడుదల చేసిన కదిరి డిఎస్పి



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణంలో రెండుసార్లు, గాండ్ల పెంట, ధర్మవరం, రాప్తాడు, తిరుపతి, గౌరీ బిధనూర్ తదితర ప్రాంతాలలో మధ్యప్రదేశ్ కు చెందిన చెడ్డి, పార్టీ, బిల్లా గ్యాంగులు, నంద్యాలకు చెందిన చెంచు గ్యాంగ్ దొంగలు సంచరిస్తున్న ట్లు కదిరి పట్టణ డిఎస్పి శివన్నారాయణ స్వామి మీడియా సమావేశం లో వెల్లడించారు. గురువారం పట్టణం లోని టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పా టుచేసిన మీడియా సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ కదిరి పట్టణంలో ఇటీవల అర్ధరాత్రి 12 నుండి మూడు గంటల లోపు విశాలమైన పెద్ద ఇళ్లను టార్గెట్ గా చేసుకొని దొంగలు చోరీలకు పాల్పడుతు న్నట్లు డిఎస్పి తెలిపారు. దొంగలు జనసంచారం తక్కువగా ఉన్న ఎంచుకొని చోరీలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు ప్రధానం గా రైలు మార్గం ఉన్న పట్టణాలను ఎంచు కొని స్టోరీలు చేయడం జరుగుతూ వస్తోంద న్నారు. పట్టణంలోని అడపాల వీధి, ఎన్జీవో కాలనీ, వాణి వీధి, మగ్గాల కోటర్స్, వైయస్సార్ నగర్ సైదాపురం తదితర ప్రాంతాల్లోని నివాస మున్న ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని డిఎస్పీ కోరారు. ఇంటి లో విలువైన వస్తువులు, ఆధిక మొత్తంలో నగదు ఉంచుకోవద్దని, బ్యాంకులలోని లాకర్లు దాచుకోవాలని సూచించారు. అలాగే ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవా లని, పదలు కంప చెట్లు లేకుండా తొలగించుకోవాలని, ఇంటి ముందు ఇంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవా లని సూచించారు. ఈ సందర్భంగా నే రాత్రి పూట పోలీసులు పెద్ద ఎత్తున బిట్లు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. అనంతరం చోరీలకు పాల్పడుతున్న ముఠా సభ్యుల ఫోటోలను డీఎస్పీ విడుదల చేశా రు. ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తుంటే 100, 112, కదిరి పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి సెల్ నెంబర్ 944079 6851కు సమాచారం ఇవ్వాలని డి.ఎస్.పి తెలియజేశారు. ఈ సమావేశంలో ట్రైనీ డీఎస్పీ ఉదయ పావని, పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి, ఎస్సై బాబ్జాన్ తదిత రులు పాల్గొన్నారు. దొంగల సంచారం కారణంగా కదిరి పట్టణంలో గస్తీ ని మరింత పెంచ డానికి నూతనంగా కదిరి పట్టణ పోలీస్ స్టేషన్కు మూడు ద్విచక్ర వాహనాలను అందు బాటులోకి తీసు కొచ్చినట్లు డిఎస్పి వెల్లడించారు.

# ఫీజు బకాయిలు విడుదల చేయాలి

## జేపీసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంత నగరంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారిన విద్యార్థులు తలరాతలు మారలేదన్నారు. రెండు సంవత్సరాలుగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6030 కోట్ల రూపాయలు రావాలని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు అతీతంగా ఎటువంటి విమర్శలు లేకుండా ఆనాడు మంత్రి నారా లోకేష్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కొన్ని విద్యాసంస్థలు యాజమాన్యం అయితే విద్యార్థులు తమ డిగ్రీ, బిటెక్, ఎంబీఏ, ఎంసీఏ తదితర కోర్సుల చదువులను పూర్తిచేసిన టి సి, మార్క్స్ మెమో, ఇతర పత్రాలు ఇవ్వకుండా విద్యార్థులు ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలంటే సరైన పత్రాలు లేకపోతే ఎలా చదువుతారని, విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు అలాంటి విద్యా సంస్థలను కౌన్సిలింగ్ ఇవ్వకుండా, గుర్తింపు రద్దుచేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని ప్రభుత్వానికి కోరారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్య తమ పిల్లల సమస్యగా పరిగణించి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, పా ర్థసారథి, మురళి, లిఖిత్, మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం సిపిఐ కార్యదర్శిగా రెండవసారి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక



**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ భవన్లో జరిగిన సిపిఐ మహాసభలలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగినది. ఈ కమిటీ ఎన్నికలో రెండవసారి సిపిఐ హిందూపురం కార్యదర్శిగా కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. నూతన సహాయ కార్యదర్శిగా మారుతి రెడ్డి, రెండవసారి సహాయ కార్యదర్శిగా ఎం.హెచ్. ఇస్మాయిల్ ఖాన్ ఎన్నిక కావడం జరిగింది. అదేవిధంగా 27 మంది సభ్యులతో సిపిఐ కార్యవర్గం ఎన్నిక జరిగింది.కార్యవర్గ సభ్య లుగా సీనియర్ నాయకులు డి.బాబు,చౌలూరు సిపి రవికుమా ర్, చలపతి, సమీవుల్లా, జబివుల్లా, కమల్ భాష, చాంద్ బాషా, శ్రీనివాసులు, నరసింహమూర్తి, చంద్ర, సాబీర,కస్తూరి, అనూష, ముంతాజ్, మబ్జాన్, ఇమ్రాన్, నౌషాద్, లక్ష్మీనారా యణ, అన్సార్, సురేష్, కృష్ణ, ముత్యాలప్ప, పూజారి వెంకటే ష్, తదితరులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సిపిఐ నూతన కార్యదర్శి , సహాయ కార్యదర్శిలు, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఈసారి కచ్చితంగా హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో కనీసం మూడు వార్డు కౌన్సిలర్లు గెలవడానికి కృషి చేస్తున్నట్లు అలాగే ప్రజల సమస్యలపై అనునిత్యం స్పందిస్తూ కార్మిక కర్షక ఉద్యమాల్ని ఉధృతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. హిందూపురం పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారానికి పోరాటాలకు పదును పెట్టడానికి సిపిఐ కృషి చేస్తున్నదని మరింతగా పోరాటాలు ఉద్యమాలు నిర్వహించడానికి ఈ మహా సభల కర్తవ్యాలను అమలు చేయుటకు ఈ మూడు సంవత్సరాలు పాటు ఈ నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు అలాగే ఈనెల 31వ తేదీ ధర్మవరం పట్టణం లో సిపిఐ జిల్లా మహాసభల సందర్భంగా బహిరంగ సభ కు పెద్ద ఎత్తున కదులుతున్నట్లు తెలిపారు అలాగే ఆగస్టు 20 నుండి 25 వ తేదీ వరకు జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలకు" ఇంటికో మనిషి" శాఖకు ఒక బండి కదిలి కష్టజీవులు పేదల జెండా ఎర్రజెండా యొక్క మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ మహాసభల జయప్రదం కొరకు ప్రజల నుండి ఎప్పటిలాగే సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## కుల దురహంకారంతోనే కారంచేడు దారుణ హత్యలు

### కారంచేడు నెత్తుటి గాయానికి నలభై ఏళ్ళు - సాకే హరి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కుల దురంకారముతోనే కారంచేడు దళితులను ఊచకోత కోశారని మానని గాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేమంటూ ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరి పేర్కొన్నారు. గురువారం ఉరవకొండ పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహం ముందు కారంచేడు మృత వీరులకు ఘనంగా జేఏసీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాకే హరి, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ మాట్లాడుతూ 1985 జూలై 17న ప్రకాశం జిల్లా చీరాల సమీపంలోని కారంచేడు గ్రామంలో అగ్ర కులస్తులు 7మంది మాదిగలను ఊచకోత కోసి నిర్దాక్షిణ్యంగా చంపివేశారన్నారు. దారుణ హత్యలను దేశవ్యాప్తంగా ఆందోళన, నిరసన జ్వాలలతో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారన్నారు. దళితులకు చెందిన మంచినీళ్ళ బావి దగ్గర అగ్రకులస్తుడు బర్రెను కడిగి నీళ్లను అపరిశుభ్రం చేస్తున్నారని దళిత మహిళ అడిగినందుకు ఓర్చుకోలేని అగ్ర కులస్తులు మూకుమ్మడిగా మాదిగ వాడపై కత్తులు, బరిసెలు, కొడవళ్ళు, గొడ్డలతో దాడి చేసి బీభత్సం సృష్టించి నరమేధం సృష్టించారన్నారు. నరమేధానికి నలభై ఏళ్ళు నిండాయని నెత్తుటి గాయం ఎప్పటికీ మాయనదని దళిత మృతవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్వేచ్ఛ, సమానత్వ హక్కులను కాపాడుకోవడానికి ముందుకు పోతామన్నారు. మొహరం పండుగ వేడుకల్లో అనేక చోట్ల దాడులు దౌర్జన్యాలు జరిగిన కేసులు కూడా నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చనరాయుడు, ఏమ్మార్పిస్ రాయంపల్లి సోము, రాజ శేఖర్, వెలి గొండ ఓబన్న, పాల్తూరు ఆనంద్ రాజు, బండారు సురేష్ బాబు, లత్త వరం చంద్ర శేఖర్, మోపిడి వన్నూరు స్వామి, యల్లప్ప, చాబాల అశోక్, భార్గవ్, పుల్లయ్య పాల్గొన్నారు.

## వృథాగా వెళ్తున్న సత్యసాయి తాగునీరు

### రెండు నెలలైనా పట్టించుకోని వైనం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** సత్యసాయి తాగునీరు ప్రజలకు అందించ డానికి ఏర్పాటు చేసిన పైప్ లైన్లు పగిలి వృథా గా పోతున్న సంబం ధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయంగా కనబడుతోంది. మండ ల కేంద్రమైన నల్లమా డలోనే స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వెనుక వైపు గత కొన్నినెలలు గా పైపులు పగిలి పోయి నీరంతా వృథాగా వెళ్తోంది. అనేక మార్లు సత్య సాయి పైప్ లైన్ లో పనిచేసే సిబ్బందికి తెలియజేసిన పట్టించుకోలేదని సమీప కాలనీవాసులు పేర్కొంటున్నారు. విలువైన నీరు ప్రజ లకు అందకుండా వృథాగా పోయి ఓ గుంతలోకి వెళ్తున్నాయని, దోమలకు నిలయంగా మారినట్లు చుట్టుపక్కల కాలనీ వాసులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబం ధిత శాఖ అధికారు లు చర్యలు చేపట్టి పాడైపోయిన పైప్ లైన్లు మరమ్మతి చేయాలని సమీప కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ప్రతి నిత్యం ఈ కార్యా లయం ప్రాంగణంలో అన్ని శాఖల అధికా రులు రాకపోకల సాగిస్తున్న చూసి చూడనట్లు వ్యవహ రించడం బాధాకర మని. బాధ్యతగల అధికారులే చూడ కుండా పోవడం విడ్డూ రంగా ఉందని బ్యాంకు సమీప కాలనీ వాసులు పేర్కొంటు న్నారు. ఇదే విషయమై సంబంధిత సూపర్వైజర్ కు వివరణ కోరగా మరమ్మ తులు చేయడానికి పరికరాలు లేవని వచ్చిన వెంటనే మరమ్మతులు నిర్వహిస్తామని తెలిపారు.